## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:191 | బుధవారం ఫిబ్రవరి 4, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మన సహనమే విజయానికి బాట



- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రధాని మోడీ
- ఎన్‌డిఎ సమావేశంలో మోడీని సన్మానించిన ఎంపిలు

ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకుని ఓర్పుతో ఓపిక పట్టామని అన్నారు. అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. 2లో..

## బుల్ బుల్లెట్ పరుగు..

### మదుపర్ల సంపద 12 లక్షల కోట్లు పైకి



ముంబయి: చాలా రోజుల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది. ఎన్నాళ్లగానో వేచి చూస్తున్న అమెరికాతో ట్రేడ్ డీల్‌పై స్పష్టత రావడంతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు బుల్లెట్‌లా బుల్ రన్ కొనసాగింది. 2లో..

## చట్టాలను పాటించకపోతే..

### దేశం నుంచి వెళ్లిపోండి: మెటాపై సుప్రీం ఆగ్రహం




దిల్లీ: ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. 2లో..

## ఎయిరిండియా డ్రీమ్‌లైనర్‌కు తప్పిన ప్రమాదం

**ఇంధన స్విచ్‌లో లోపాన్ని గుర్తించిన పైలట్**
**బెంగళూరులో నిలిపివేత**



దిల్లీ: ఎయిరిండియా బోయింగ్ 787-8 విమానం ఇంధన నియంత్రణ వ్యవస్థలో లోపం ఉందని పైలట్ గుర్తించడంతో అది బెంగళూరులో దిగిన వెంటనే క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ విమానం 200 మందికి పైగా ప్రయాణికులతో లండన్‌లోని హీత్రూ నుంచి సోమవారం ఉదయం బెంగళూరుకు చేరుకుంది. విమానం ఎడమవైపు ఇంజిన్ 'రన్' నుంచి 'కటాఫ్'కు మారిపోయిందని, దానిని లాక్ చేయడం వీలు కావడం లేదని పైలట్ సమాచారం ఇచ్చారు. 2లో..

## అధిక ధరలకు మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి: పవన్‌కల్యాణ్



అమరావతి: మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కాకినాడతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి ఈ తరహా ఫిర్యాదులు అందాయని తెలిపారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందన్నారు. ఎక్సైజ్ అధికారులు నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని.. అధిక ధరలకు విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

### రోడ్డు ప్రమాదాలను నివారించేలా అవగాహన

### ప్రతిజ్ఞ వెబ్‌సైట్ ప్రారంభంలో మంత్రి పొన్నం ప్రభాకర్




రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను సచివాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు, తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు.

## మేడారం జాతర విజయవంతం

### ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాల్లో పనిచేస్తాం

### ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా జాతర పూర్తి

### మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి సీతక్క




ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంత మైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఇదే స్ఫూర్తితో గోదావరి పుష్కరాలను కూడా రేవంత్ ప్రభుత్వం విజయవంతం చేస్తుందని అన్నారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు.

## మున్సిపల్ ఎన్నికలు.. టికెట్ల కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అసంతృప్తి



జగిత్యాల: మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో టికెట్ల కేటాయింపుపై ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. ఆయన వర్గానికి 30, తన వర్గానికి 20 టికెట్లు ఇచ్చారన్నారు. ఈ చర్యతో తన మెడ కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకుంటున్నారు.

## తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై సుప్రీంకోర్టు స్పష్టత



దిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. 2లో..

## ఉచితాల కోసమే బడ్జెట్ అన్నట్లుగా తప్పుడు ప్రచారం: కిషన్‌రెడ్డి



హైదరాబాద్: ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. 2లో..

## కడియం శ్రీహరి అనర్హత పిటిషన్‌పై రేపు విచారణ

హైదరాబాద్: ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టనున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు విచారణ జరగనుంది. పిటిషనర్ కేపీ వివేకానందగౌడ్ వాదనలు స్పీకర్ నమోదు చేయనున్నారు.



## కొత్త ఆర్ సి సి పైపులైన్లను పరిశీలించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మరియు ఏఈ నవీన్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 03



మల్కాజిగిరి దీనదయాళ్ నగర్ లో రోడ్ నంబర్ 5 వద్ద ఉన్న పాత ఆర్ఆర్ డ్రైన్ శిథిలాలు అవస్థకు చేరడంతో కొత్త ఆర్ సి సి పైపులైన్ వేయించడం జరిగింది. ఈ పనులను ఇంజనీరింగ్ ఏ ఈ నవీన్ మరియు సూపర్వైజర్ సాగర్ తో కలిసి పరిశీలిస్తున్న కార్పొరేటరు క్యానం రాజ్యలక్ష్మి బీజేపీ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబెర్ ఓం ప్రకాష్ మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థకు చెక్ పెట్టాలి

చింతపల్లి ఫిబ్రవరి 03 జనం సముద్రం న్యూస్



చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, బాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాలకార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని సూచించారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలల పరిరక్షణ గ్రామంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్పందించి వారికి భరోసా కల్పించడంతో పాటు, వారి సంరక్షణ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు వివరించారు. బాలల బాధ్యతను గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనప్పుడైనా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు రాము, జీపీఓ నాగయ్య, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు రాధ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా బి ఫామ్ ను

### 18 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల బాలరాజ్ కు అందజేత...

### కాంగ్రెస్ పార్టీ 18 వ వార్డు కౌన్సిలర్ పిట్టల బాలరాజ్..



జన సముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని భువనగిరి మున్సిపాలిటీలోని సంజీవనగర్ హనుమాన్ వాడ 18 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పిట్టల బాలరాజు ముదిరాజ్ బి ఫామ్ సబ్మిట్ చేయి గుర్తు మూడో నెంబర్ పై వేసి గెలిపించండి భువనగిరి ఎమ్మెల్యే ప్రియతమ నాయకులు డైనమిక్ లీడర్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా బి ఫామ్ ఇచ్చినాడు నాయకత్వంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి జై కాంగ్రెస్ ఏ సమస్య ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటా ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ అధ్యక్షతన పెద్ద నాయకులు పి ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ అవేష్ చిస్తి పోతంశెట్టి వెంకటేశ్వర్లు కుక్కదువు సోమయ్య ముదిరాజ్ బర్రె జహంగీర్. అందే నరేష్ ఎండి మజార్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

### -చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):



చొప్పదండి పురపాలక సంఘ ఎన్నికలలో భాగంగా 1,2 వ వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వడ్లూరి సరిత, కొట్టె సునీత తరపున తొగురిమా మిడికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై సుప్రీంకోర్టు స్పష్టత

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గతేడాది ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జతచేస్తూ ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదావేసింది.

## ఎయిరిండియా డ్రీమ్‌లైనర్‌కు తప్పిన ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ప్రాథమిక సమాచారం ఆధారంగా విమానాన్ని నిలిపివేసి, ఆ లోపాన్ని అత్యవసరంగా సరిచేయాల్సిందిగా తయారీదారుల్ని కోరామని ఎయిరిండియా తెలిపింది. ఈ విషయాన్ని పౌరవిమానయాన శాఖకు, డీజీసీయేకు తెలియజేశామని వెల్లడించింది. అన్ని బోయింగ్ 787 విమానాల ఇంధన నియంత్రణ స్విచ్‌లను తనిఖీ చేశామని, అవి బాగానే ఉన్నాయని తెలిపింది. గత ఏడాది జూన్ 12న అహ్మదాబాద్‌లో ఇదే సంస్థకు చెందిన ఇదే రకం విమానం.. టేకాఫ్ సమయంలో ఇంధన సరఫరా ఆగిపోయి కూలిపోవడంతో 260 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. తాజా ఘటనలోనూ విమానం బయల్దేరినచోటే సమస్య తలెత్తినట్లు భారత పైలట్ల సమాఖ్య (ఎఫ్ఐపీ) చెబుతోంది. దానివల్ల విమానం గాలిలో ఉంటుండగా ఇంజిన్ ఆగిపోయే ప్రమాదం సంభవించవచ్చని తెలిపింది.ఐ

## రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ హామీ

ఈ చొరవ రోడ్డు భద్రత అంటే కేవలం అమలు మాత్రమే కాదని, కుటుంబాలు, పిల్లలు మరియు తెలంగాణలోని ప్రతి తోటి పౌరుడికి సమిష్టి వాగ్దానం అని గుర్తు చేస్తుంది.ఇది రోడ్డు భద్రతకు ప్రభుత్వం యొక్క బలమైన సంస్థాగత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ..విద్యార్థులకు తల్లిదండ్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రతకు ఉపయోగించుకోవడానికి ఈరోజు రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రతిజ్ఞా వెబ్‌సైట్ ప్రారంభించిందిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రతిజ్ఞ రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి కారణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు నిబంధనల పాటిస్తామని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అగ్రిమెంట్ ద్వారా విద్యార్థులతో ఉన్న వారి బాండింగ్ తో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆకాక్షించారు.ఇది ఆ÷-లనైన్ లో క్షేత్ర స్థాయిలో ప్రతి మోటార్ వెహికిల్ ఉన్న వారి దగ్గరకు తీసుకుపోయి రవాణా శాఖ అధికారులు పెద్ద ఉద్యమంలో తీసుకుపోవాలి.కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య,రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పె÷-టటెం తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర విజయవంతం

ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మేడారం మహాజాతర అత్యంత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగియడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గత జాతరల కంటే మెరుగైన ఏర్పాట్లు చేశామని, అమ్మవార్ల ఆశీస్సులతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు. ఈ ఏడాది జాతర అంచనాలకు మించి జరిగిందని మంత్రి తెలిపారు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా హైక్లాస్ పీపుల్ కూడా భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఆమె పేర్కొన్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో 'తిరుగు జాతర' నిర్వహణతో ఈ వేడుకలు పూర్తిస్థాయిలో ముగుస్తాయని వెల్లడించారు. జాతర ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విష ప్రచారం చేశారని సీతక్క మండిపడ్డారు. ముఖ్యంగా ఒక చిన్న దొంగతనం ఘటనను భూతద్దంలో చూపిస్తూ, జాతర ఏర్పాట్లు విఫలమయ్యాయనే రీతిలో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, వాస్తవ పరిస్థితులను గమనించిన ప్రతిపక్ష నాయకులు సైతం ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించడం సంతోషకరమని ఆమె అన్నారు. జాతరలో మంత్రి సీతక్క చేసిన నృత్యంపై వచ్చిన వ్యాఖ్యలకు ఆమె దీటుగా సమాధానమిచ్చారు. మా ఆదివాసీ సంస్కృతిలో నృత్యం అనేది ఒక భాగం. విదేశాల నుంచి వచ్చేవారు కూడా మా నృత్యాలను ఇష్టపడి చేస్తున్నారు. అలాంటప్పుడు మా సొంత గడ్డపై, మా సంస్కృతిలో భాగంగా నేను నృత్యం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ఇది తన మూలాలకు, ప్రజలకు ఇచ్చే గౌరవమని స్పష్టం చేశారు. వచ్చే జాతర నాటికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల ఉన్న రోడ్లను వెడల్పు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, త్వరలో రాబోయే గోదావరి పుష్కరాల గురించి ములుగు జిల్లా పరిధిలో చేపట్టాల్సిన పనులపై అధికారులతో త్వరలోనే సమీక్షా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వారిని వదిలేది లేదు

### కేబినేట్‌కు ముందు ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు భేటీ



తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం కల్తీ వివాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన కార్యాచరణను ముమ్మరం చేసింది. కేబినెట్ సమావేశానికి ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నివాసంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలతో కీలక భేటీ నిర్వహించారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, 'తిరుమల కల్తీ లడ్డూ విషయంలో ప్రభుత్వం ఎటువంటి రాజకీయ కోణం చూడటం లేదు. ఇది కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కావాల్సిన అంశం కాదు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు, శ్రీవారి పవిత్రతకు సంబంధించిన అంశం. ఆ పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది' అని సహచర నేతలకు వివరించారు. ఈ కుట్ర వెనుక ఉన్న నిందితులను నిగ్గుతేల్చేందుకే విచారణ కమిటీని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.
శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేయటాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకునే కఠిన చర్యలకు తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని ఆయన చంద్రబాబుకు స్పష్టం చేశారు. పవిత్రమైన ఆలయ ప్రాభవాన్ని దెబ్బతీసిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. బీజేపీ తరపున మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ విషయంలో కూటమిలో పూర్తి ఏకాభిప్రాయం ఉందని తెలిపారు. వైసీపీ హయాంలో జరిగిన ఈ కుట్రలను ప్రజల ముందు పెట్టి, క్షేత్రస్థాయిలో వారిని ఎండగట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కీలక భేటీలో కూటమిలోని ముఖ్య నేతలు పాల్గొన్నారు.. నాదెండ్ల మనోహర్, నారా లోకేష్,పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు. తిరుమల ఆలయ పవిత్రత, ప్రసాదాల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని, దోషులను విచారణ ద్వారా బహిర్గతం చేస్తామని కూటమి నేతలు ముక్తకంఠంతో తీర్మానించారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలోని 1వ బ్లాక్ లో రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను క్యాబినెట్ తీసుకుంది.

# మన సహనమే విజయానికి బాట

మొదటి పేజీ తరువాయి

మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేసారు.

## బుల్ బుల్లెట్ పరుగు..

### మదుపర్ల సంపద 12 లక్షల కోట్లు పైకి

మొదటి పేజీ తరువాయి

ఫలితంగా సెన్సెక్స్ 2 వేల పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,700 ఎగువకు చేరింది. అన్ని రంగాల స్టాక్స్ లాభపడ్డాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12 లక్షల కోట్లు పెరిగి రూ.467.35 లక్షల కోట్లకు చేరింది.
భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం రాత్రి ప్రకటించారు. ప్రతీకార సుంకాలనూ 18 శాతానికి తగ్గిస్తున్నామని వెల్లడించారు. అమెరికా దిగుమతులపై విధిస్తున్న సుంకాలను సున్నా స్థాయికి చేర్చడానికి, రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపేయడానికి భారత్ అంగీకరించిందని తెలిపారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై పడుతున్న 50 శాతం సుంకాలు 18 శాతానికి దిగి రానున్నాయి. ఈ ప్రకటన స్టాక్ మార్కెట్ సూచీలకు కొత్త బూస్ట్ ఇచ్చింది.
బుల్ పరుగు ఇలా: ట్రంప్ ప్రకటన నేపథ్యంలో సెన్సెక్స్ ఆరంభంలోనే దాదాపు 3600 పాయింట్ల లాభంతో 85,323.20 వద్ద (క్రితం ముగింపు 81,666.46) ప్రారంభమైంది. ఓ దశలో 4 వేలకు పాయింట్ల లాభంతో 85,871.73 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2072.67 పాయింట్ల లాభంతో 83,739.13 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 26,341.20 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 639.15 పాయింట్ల లాభంతో 25,727.55 వద్ద స్థిరపడింది.
కోలుకున్న రూపాయి: దేశీయ కరెన్సీ రూపాయి కూడా కోలుకుంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ సోమవారం 91.51గా ఉండగా.. ట్రేడ్ డీల్ నేపథ్యంలో ఒక్కరోజులోనే 1.36 శాతం బలపడి 90.26కి చేరింది. రూపాయి విలువ ఈ స్థాయిలో బలపడడం ఇదే తొలిసారి.
ఆ రెండూ మినహా: సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్ (9.12 శాతం), బజాజ్ ఫైనాన్స్ (6.68 శాతం), ఇండిగో (5.51 శాతం), పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ (283.25), సన్‌ఫార్మా (4.54) చొప్పున లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4921 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## చట్టాలను పాటించకపోతే..

మొదటి పేజీ తరువాయి

దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు.
ఏమిటీ ప్రైవసీ పాలసీ?
2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## ఉచితాల కోసమే బడ్జెట్ అన్నట్లుగా తప్పుడు ప్రచారం: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి



ఆ పథకానికి బడ్జెట్‌లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు.
ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# దేవరకొండ మున్సిపాలిటీ 20కి 20వార్డులకు కాంగ్రెస్ అభ్యర్థులకు బీ--ఫారాలు అందజేసిన :ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి. 3.దేవరకొండ. నల్గొండ. జిల్లా**

రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 వార్డుకు 20 మంది అభ్యర్థులకు పార్టీ బీ--ఫారాలను నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత తో కలిసి వార్డు అభ్యర్థులకు బీ - ఫారాలు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ బీ--ఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టికోణంతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల మద్దతు పొందాలని ఆకాంక్షించారు.దేవరకొండ మున్సిపాలిటీలో వందశాతం కాంగ్రెస్ అభ్యర్థులే గెలుస్తారు. దేవరకొండలో తప్పకుండా చైర్మన్





పీఠాన్ని కైవసం చేసుకుంటాం. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎలాగైతే కష్టపడి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారో, అదేవిధంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలి అని అన్నారు.
మున్సిపాలిటీలకు ఇచ్చే ప్రతి హామీని నెరవేర్చి, అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.
.వార్డు సభ్యుల పేర్లు
1.పొన్నబోయిన భూదేవి సైదులు
2. అంకూరి శివ ప్రసాద్
3.అంకురి సుమలత - రాజేష్
4.మహ్మద్ రయాస్
5.గోవిందు పద్మ - జగతయ్య
6.యండి. యూనుస్
7.హన్మంతు సాయి చంద్ర గౌడ్
8.కేతావత్ అజయ్
9.నలగాసు మంగ - విజయ్ యాదవ్
10.గుద్దేటి మాధవి సత్యనారాయణ
11.షేక్ నవీద్
12.బిజిలి అంకులమ్మ - యాదయ్య
13.పులిజాల చందన- ఆదిత్య
14.గాజుల సావిత్రి - మురళి
15.జువేరియా తబస్సుం - మహమ్మద్ నవాజ్ అహ్మద్
16.ముడావత్ జయప్రకాష్(జేపీ)
17.ఏకుల కరుణాకర్
18.ఉప్పల శ్రీనివాసులు
20.పున్న శైలజ వెంకటేశ్వర్లు (చైర్ పర్సన్ అభ్యర్థి)
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘకాలంగా విధులు నిర్వర్తించిన ఇద్దరు పోలీస్ అధికారుల పదవీ విరమణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ధ్యాసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులుయాకూబ్ అలీ, ఎస్.ఐ (డీ.సీ.ఆర్.బీ)1984 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి 43 సంవత్సరాల ఘనమైన పోలీస్ సేవలు అందించారు.బోడ తులసయ్య 1990లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి2023లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది మొత్తం 36 సంవత్సరాల సేవలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ - - పదవీ విరమణ పొందుతున్న అధికారులకు తమ తరపున మరియు మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ



తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.యాకూబ్ అలీ గారు 1984 బ్యాచ్‌కు చెందినవారై, సుమారు 43 సంవత్సరాల పాటు శాంతి భద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణలో, ప్రజా సేవలో విశేష సేవలు అందించారని ప్రశంసించారు. అదేవిధంగా బోడ తులసయ్య 36 సంవత్సరాల పాటు శాఖకు అంకితభావంతో సేవలందించి విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచారని అభినందించారు.పదవీ విరమణ అనేది జీవితంలో కొత్త అధ్యాయమని, మిగిలిన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని సూచించారు. నిత్యం ఏదో ఒక వ్యాపకంతో చురుకుగా ఉండాలని కోరారు.రిటైర్మెంట్ అనంతరం లభించే బెనిఫిట్స్‌ను ప్రభుత్వ బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో భద్రపరుచుకోవాలని, అధిక లాభాల ఆశ చూపే మోసగాళ్ల పట్ల మరియు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.పదవీ విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులు గౌరవప్రదంగా చూసుకోవాలని, వారి మానసిక ప్రశాంతతకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ నాగేశ్వర్ రావు, ఆర్. ఐ సోములు, డీ.సీ.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఉపేంద్ర రావు సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణకు అవగాహనే కీలకం

**●జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3**

మహబూబాబాద్ జిల్లాలో
?మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, ఆహార కల్తీ వంటి కారణాల వల్ల విస్తరిస్తున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడానికి సామాజిక అవగాహనే కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు.?మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అన్నం, ఉప్మా వంటి పదార్థాలు అడుగు భాగంలో మాడిపోయినప్పుడు వాటిని తినకూడదన్నారు.మొక్కజొన్న కంకులను నల్లగా కాల్చుకుని తినడం ఆరోగ్యానికి హానికరం.ఇలా మాడిపోయిన పదార్థాలలో కర్బన, జనిత





రసాయనాలు ఉంటాయని, ఇవి క్యాన్సర్‌కు కారకాలుగా మారుతాయని హెచ్చరించారు. మూడు కిలోల పల్లీల నుంచి కేవలం ఒక లీటర్ ఆయిల్ మాత్రమే వస్తుందని, మరి కంపెనీలు అంతకంటే తక్కువ ధరకే పల్లీ నూనెను ఎలా విక్రయిస్తున్నాయో ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కోరారు.అనంతరం ?జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శాలిని షాకెల్లి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలలో వేడి పదార్థాలు లేదా పానీయాలు ఉంచి తీసుకోవడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని హెచ్చరించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి, సరైన వైద్యం తీసుకోవడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని క్యాన్సర్ కారకాలపై అవగాహన కల్పించారు.పట్టణ డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజలందరూ క్యాన్సర్ కారకాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఏ. కృష్ణతేజ్, ప్రభుత్వ న్యాయవాదులు టి. నగేష్ కుమార్ , సునీత, పబ్లిక్ ప్రాసెక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య,పోలీస్ అధికారులు మహేందర్ రెడ్డి, సర్వయ్య,నలంద కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు వికాస్ కళాశాల విద్యార్థులు, న్యాయశాఖ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయ శాఖ ఉద్యోగులు, పార లీగల్ వాలంటీర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదు....

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా

**●పార్టీకి పనిచేయని వారికి కాంగ్రెస్ టికెట్లు**

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3 :**

మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని. పార్టీ కోసం పనిచేయని వారికి టికెట్లు ఇవ్వడంతో నిరూపితం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ కి గత ముప్పై సంవత్సరాలు గా సేవ చేస్తున్నానని.పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తే పార్టీ కి ఎలాంటి సేవ చేయని వారికి టికెట్ ఇచ్చారన్నారు. పార్టీ కార్యకర్తగా, పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుతూ. గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రతి పక్ష హోదాలో ఉండి అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు చేశానని, ఎన్నోసార్లు అర్ధరాత్రి పూట అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో



ఉంచారని పార్టీ కోసం కేసులు కూడా నమోదు అయ్యాయని అన్నారు. పార్టీ కోసం కష్ట పడిన తనను కాదని పార్టీకి ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని తీసుకువచ్చి తన స్తానంలో పార్టీ బీ ఫామ్ ఇవ్వడం అన్యాయం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ టికెట్ తీసుకున్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ లో ఉండి గతంలో పార్టీ అభ్యర్థుల పై రెబల్ గా పోటీ చేయడమే కాకుండా, ఇతర పార్టీ వ్యక్తికి మద్దతు తెలిపాడని ఆరోపించాడు. పార్టీ తన కష్టాన్ని, పార్టీకి చేసిన సేవను గుర్తించపోయిన తాను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఎన్నికల నుండి తప్పుకుంటున్నానని పాషా తెలిపాడు.

# తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ అధ్యక్షుడిగా నాగూర్ల వెంకటేశ్వర్లు ఎన్నిక

**●రైతు సమాజానికి మేలు చేస్తుంది, హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 03 (జనసముద్రం)**

తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగూర్ల వెంకటేశ్వర్లు ఎన్నిక కావడంతో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.మంగళవారం ఎల్కతుర్తి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజి, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు తదితర నాయకులు హనుమకొండలోని నాగూర్ల వెంకటేశ్వర్ల నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్



మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంలో ఫర్టిలైజర్ షాపుల వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన పదవికి నాగూర్ల వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం రైతు సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలను గుర్తించి సమర్థవంతంగా పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఫర్టిలైజర్ రంగంలో ఉన్న అనుభవం, సేవాభావం, నాయకత్వ లక్షణాలతో నాగూర్ల వెంకటేశ్వర్లు ఈ పదవికి పూర్తిగా న్యాయం చేస్తారని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా కమిటీ విశ్వాసం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా వైద్య దినోత్సవంలో డా. శ్రీదేవి భావోద్వేగ వ్యాఖ్యలు

**●గ్రామీణ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం**

**ఎల్కతుర్తి పిబ్రవరి 03 (జనసముద్రం)**

ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో వైద్యురాలు డా. శ్రీదేవి తన వృత్తి అనుభవాలను హృదయ పూర్వకంగాపంచుకున్నారు.చిన్నతనం నుంచే వైద్యురాలవ్వాలన్న తన ఆశయానికి తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వారి ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి చేరుకోగలిగానని పేర్కొన్నారు. గత 18 ఏళ్లుగా వైద్య వృత్తిలో కొనసాగుతుండటం తనకు ఎంతో సంతృప్తి, ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడం తన వృత్తిలో లభించిన గొప్ప అనుభూతిగా అభివర్ణించారు. ప్రతి ఆడపిల్ల వైద్య విద్యను అభ్యసిస్తే సమాజానికి, ముఖ్యంగా మహిళలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందుతాయని అన్నారు. మహిళా వైద్యులు ఎక్కువైతే మహిళలు తమ ఆరోగ్య సమస్యలను



ధైర్యంగా వెల్లడించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొని మహిళా వైద్యుల సేవలను కొనియాడారు. మహిళా వైద్యుల కృషి సమాజ ఆరోగ్య అభివృద్ధికి ఎంతో కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు.

# దొంతర బోయిన మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**●సర్పంచ్ వర్స దీప ప్రకాష్ దొర**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 3**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీలోని రావికుంట గ్రామానికి చెందిన దొంతర బోయిన మల్లయ్య సతీమణి యాకమ్మ ఇటీవల కాలంలో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండమని చెప్పి భరోసానిచ్చి ఆర్థిక పరిస్థితిని చూసి దశదిన కర్మలకు సర్పంచ్ వర్స దీపప్రకాష్ దొర సహృదయంతో 50 కేజీ ల బియ్యం,2000 రూపాయల ఆర్థిక సాయం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుమారుడు దొంతరబోయిన నాగరాజు, వార్డ్ నెంబర్స్ గొగ్గల రామకృష్ణ,చీమల



కృష్ణ,గుండా సుమలతసుధాకర్, తెగుళ్ల నందినివీరభద్రం,కొత్తపేట మాజీ సర్పంచ్ ఇర్ప మమత రాజేష్, గ్రామస్తులు:ఊకె రామ్మూర్తి,తుర్సం యర్రయ్య, వర్స పరమేష్, బత్యం వెంకటేష్, కోరెం జంపన్న,సురబోయిన రాంబాబు,బసనబోయిన వెంకన్న,చెన్నబోయిన వేణు , వర్స సంపత్,పులుగుజ్జు రాజు, గుంపిని సమ్మయ్య, బత్యం భాస్కర్,శీలం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు హరి నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా

## -- అలాయి--బలాయి టీం ఆధ్వర్యంలో నిర్వహణ

**ఉప్పల్03 ఫిబ్రవరి, జన సముద్రం న్యూస్**

మాజీ సైనికుడు హరి నారాయణ జన్మదిన వేడుకలను అలాయి--బలాయి టీం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టి, హరి నారాయణను శాలువాతో సత్కరించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో శ్రీశైలం, రఘునాథ్ శంకర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, అజయ్, విజయ్, నాగరాజు, శర్మ,




సంగమేశ్వర్ బసప్ప, మాధవ్ యాదవ్, భాస్కర్ చారి, అమర్నాథ్ గౌడ్, మోహన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు,,

**భీమారం ఎస్సై ఏ. రాజేందర్, జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 3:**

చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై ఏ. రాజేందర్ అన్నారు, ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన వడ్లకొండ పున్నం అనే వ్యక్తి పోలీస్ శాఖకు చెందిన డయల్ 100 కు పదే పదే ఫోన్ చేస్తూ పోలీస్ వారి సమయాన్ని వృధా చేస్తున్నందున, అతనిని అదుపులోకి తీసుకుని చెన్నూర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పర్వతపు రవి ముందు ప్రవేశపెట్టగా చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు నిందితునికి పది రోజుల జైలు శిక్ష విధించినట్టు, నిందితున్ని రిమాండ్ నిమిత్తం లక్షట్ పేట సబ్ జైలుకు తరలించినట్టు తెలిపారు, వారి వెంట పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మాచర్ల, హోంగార్డ్ సంతోష్ ఉన్నారు



# నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలి,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

ఫిబ్రవరి 3, 2026:





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను సందర్శించి వంటశాల, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు.తదనంతరం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు మంజూరైన భోజనశాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలకు మంజూరైన అదనపు గదుల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట ఉత్పత్తుల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

ఫిబ్రవరి 3, 2026: మంచిర్యాల



జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధరతో పంట కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో పత్తి పంట దిగుబడి అంచనా వేయాలని, తదనగుణంగా కొనుగోలు కొరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులకు టోకెన్లు జారీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా కొనుగోలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 23 వేల ఎకరాలను పత్తి సాగు చేసే అవకాశం ఉందని, పంట దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని, జిల్లాలోని రైస్ మిల్లులకు 1 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉందని తెలిపారు. పంట ఉత్పత్తులను రైతుల వద్ద నుండి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి సకాలంలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పంట ఉత్పత్తుల కొనుగోలు కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కేంద్రాల ఏర్పాటులో నిబంధనలను పాటించాలని తెలిపారు. పంట విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని, టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ, తూకం యంత్రాలు అవసరమైన మేర సమకూర్చాలని, హమాలీల సంఖ్య అనుగుణంగా ఉండేలా పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి బడ్జెట్ సమావేశంలో కార్పొరేటర్ శ్రవణ్ ప్రసంగం

**●జిహెచ్ఎంసి బడ్జెట్ సమావేశంలో కార్పొరేటర్ శ్రవణ్ ముఖ్య అంశాలపై సూటి ప్రశ్నలు**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్

ఫిబ్రవరి 03



జిహెచ్ఎంసి మూడు కార్పొరేషన్ల గా విభజిస్తారని పూర్తిగా వార్తలొస్తున్న నేపథ్యంలో ఉద్యోగులను కూడా అదే స్థాయిలో కేటాయింపులు జరుగుతున్నటువంటి నేపథ్యంలో సింగిల్ కార్పొరేషన్ కి బడ్జెట్ పెట్టడం ఎంతవరకు సమంజసం ఒకవేళ మూడు కార్పొరేషన్ల విభజిస్తే ఈ బడ్జెట్ను ఏ విధంగా మూడు కార్పొరేషన్లకు పంచుతారుబడ్జెట్ పుస్తకంలో అనేక అవాస్తవాలు పొందుపరిచారు 20 సంవత్సరాలుగా ఆస్తి పన్ను నగరంలో పెంచలేదంటూ రాయడం పూర్తిగా అవాస్తవం. 100 రూపాయల టాక్స్ కు 10000 రూపాయలు వసూలు చేస్తున్నటువంటి పరిస్థితులు ఈరోజు నగరంలో ఉన్నాయి జిహెచ్ఎంసి సేవలు కూడా ఆ స్థాయిలోనే ఉండాలని కోరుతున్నాం.బడ్జెట్ పుస్తకంలో జిహెచ్ఎంసి ఆస్తులకు అప్పులకు సంబంధించినటువంటి ఆర్థిక వివరాలు పూర్తిస్థాయిలో పొందుపరచలేదు, అదేవిధంగా నూతనంగా మార్చి చేసినటువంటి 25 అర్బన్ లోకల్ బాడీస్ లకు సంబంధించి ఆస్తుల అప్పుల వివరాలను కూడా పూర్తిస్థాయిలో పొందుపరచడం జరగలేదు, జయ అంచనాలను పొందుపరచడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను డేటా సైన్స్ ను వాడుంటే బాగుండేది.జిహెచ్ఎంసి లో తొందర్లోనే 200 పైగా ఉద్యోగులు రిటైర్ ఐతున్నటువంటి నేపథ్యంలో జిహెచ్ఎంసి స్థాయి కూడా పెరుగుతున్నటువంటి పరిస్థితులలో 10 సంవత్సరాలు పైగా పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ సిబ్బందిని పూర్తిస్థాయిగా పర్మెంటు గా నియమించుకోవడం జరగాలి. వారందరికీ జీతభత్యాలను మున్సిపాలిటీలకు ఏ విధంగా రాష్ట్ర ఖజానా నుంచి చెల్లిస్తున్నారు అదేవిధంగా జరగాలి.10 ఫ్లోర్లు పైగా కడుతున్నటువంటి బడా బిల్డర్ లందరినీ సంబంధించి బిల్డింగ్ పర్మిషన్ ఫీజులను, ఇంపాక్ట్ ఫీజులను హెచ్ఎండిఏ ద్వారా మాత్రమే చేయాలన్నటువంటి ప్రభుత్వ ప్రతిపాదనని విరమించుకోవాలి జిహెచ్ఎంసి నడ్డి విరిచి జిహెచ్ఎంసి ఆదాయాన్ని గద్దల తన్నుకుపోయి ప్రయత్నాన్ని మానాలిబడ్జెట్ పుస్తకంలో అనేక పేజీలను పాత బుక్ లోంచి చింపి కొత్త పుస్తకంలో పెట్టినట్టుగా ఉంది హెచ్ సిటీ పేరుతో ప్రభుత్వం చేస్తున్న పనులకు ఇవ్వాల్సిన గ్రాండ్లు ఇప్పటివరకు జిహెచ్ఎంసికి అందకపోవడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వము చెవుల పునర్దీకరణ కోసము ఇస్తున్నటువంటి గ్రాండ్లను ఖర్చు పెట్టాలి. గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయించిన 10 శాతం నిధులలో ఓపెన్ జిమ్ము పార్కుల అభివృద్ధి త్వరితగతిన చేపట్టాలి, గత కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసిన విధంగా రెండు కోట్ల పూర్తి నిధులను కార్పొరేటర్లకు వెంటనే కేటాయించాలంటూ ఈ ముఖ్య అంశాలు పై నిలదీసిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి

ఫిబ్రవరి 4



124 డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరుగుతుందని, విస్తరణ పనులు వేగంగా చేసి ఎల్లమ్మబండ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తొలగిస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, గోపాల్, పోశెట్టిగౌడ్, సుధాకర్, ఎ.ఇ యుగంధర్ రెడ్డి, యు బి డి నాగరాణి,వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు,కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు





**●ఎన్నికల పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్, ఐఏఎస్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3

మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా (5) మున్సిపల్ పరిధిలోని మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, డోర్నకల్, మరిపెడ లలో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియన ఏర్పాట్లను మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం, సెంట్ అగస్టిన్ హై స్కూల్ కౌంటింగ్ కేంద్రం ను పరిశీలించారు, ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం అధికారులు పక్కాగా సౌకర్యాలను కల్పించాలని, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం ముగిసే వరకు రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు త్రాగునీరు, చైర్స్, టెంట్స్, దివ్యాంగుల కోసం వీల్ చైర్స్, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య బృందం ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు,పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రానికి తరలించే క్రమంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ భద్రతా సిబ్బంది మధ్య పోలింగ్ బాక్సులు తరలించాలని, అభ్యర్థులకు సంబంధించి ప్రచార ముందస్తు అనుమతులు, ఖర్చుల వివరాలు, తదితర అనుమతులను సమయం లోగా తీసుకునే విధంగా అభ్యర్థులకు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు,మరిపెడ కేంద్రంలోనీ సెంట్ ఆగస్టీన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు, కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు,జనరల్ అబ్జర్వర్ వెంట నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి, స్థానిక మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణ ప్రసాద్, ప్రవీణ్ ఉన్నారు.

# గిరిజన వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి,





**●సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

ఫిబ్రవరి 3, 2026: గిరిజన

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ అధికారి యువరాజ్ మార్మాట్ తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలు (బాలికలు), లక్షెట్టిపేట, జన్నారం గిరిజన ఆశ్రమ పాఠశాలలు( బాలూరు) లను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనం, ఇతర సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు, మెనూ ప్రకారం భోజనం పంపిణీ, ఆహారం రుచి, మెనూ అమలు వివరాలు తెలుసుకొని, తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు వండిన ఆహారం రుచిని తెలుసుకొని, కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి, ఆరోగ్య కార్యకర్తలతో లతో ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ పని తీరుపై ఆరా తీశారు. పల్స్ యాప్ పై ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని ప్రిన్సిపల్, సంక్షేమ అధికారి, కామాటీ, వంట పని వారు, పారిశుద్ధ్య, మల్టీపర్పస్ వర్కర్లకు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు వంటగది, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి

ఫిబ్రవరి 4

124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబేద్కర్ నగర్, సుభాష్ చంద్రబోస్ కాలనీ, గణేష్ నగర్, తారకరామ్ నగర్ కాలనీలలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో కొంతమేర డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీ లో మంజీరా వాటర్ ప్రెషర్ లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ మహిళలు కార్పొరేటర్ కి తెలియచేయగా కార్పొరేటర్ సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి త్రాగు నీటి ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పాదయాత్ర లో భాగంగా తారకరామ్ నగరలోని అంగనివాడి కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందిస్తున్న భోజనం మరియు వసతుల గురించి సిబ్బందితో మాట్లాడి విచారణ చేసారు. కాలనీలలో ఉన్న ప్రతీ సమస్యను నోట్ చేసుకుని పరిష్కరించాలని అధికారులకు తెలియచేశారు.

కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, బోయకిషన్, షేక్ బీబీ, సంతోష్ ముదిరాజ్, సమ్మద్, జగదీష్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, ఖలీమ్ మరియు కాలనీ వాసులు జి.ఎచ్.ఎమ్.సి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, యు బి డి నాగరాణి, వాటర్ వర్క్స్ సూపర్వైజర్లు శ్రీనివాస్ మరియు శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ- అవగాహన తరగతులు,





**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 3, 2026:

10వ తరగతి చదువుతున్న విద్యార్థులను వార్షిక పరీక్షలకు ప్రోత్సహించేలా ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఎ. టి. డి. ఓ. సురేష్, టి.ఎన్.జి.ఓ.స్ ప్రతినిధి గడియారం శ్రీహరి, మానసిక వైద్య నిపుణులు సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) పి. చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ-అవగాహన తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఇష్టంతో చదివి, పట్టుదలతో సాధించి ఉన్నత స్థానాలలో నిలవాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రేరణ-అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే మెలకువలను పాటించి, అన్ని సబ్జెక్టులలో 100 శాతం మార్కులు సాధించాలని, వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి ధర్మానంద్ గౌడ్, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసే వారిపై చట్టపరమైన చర్యలు,



**●మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 3, 2026:

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై పోష్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టం పాస్ - 2013 పై అవగాహన కలిగి ఉండాలని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత, గౌరవం, సమానత్వం కల్పించడమే లక్ష్యంగా చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో, వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, షాపింగ్ మాల్స్, జిన్నింగ్ మిల్లులు, ఇతర పని ప్రదేశాలలో పని చేసే మహిళలు లైంగిక వేధింపులకు గురైతే బాధిత మహిళలు నిర్భయంగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని, పోష్ చట్టం 2013 ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. ఫిర్యాదు పై కమిటీ నిర్ణిత కాలంలో విచారణ పూర్తి చేసి తగు చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో, పని ప్రదేశాలలో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోష్ చట్టం, అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉద్దేశం, హక్కులు, ఫిర్యాదు విధానం, కమిటీ నిర్మాణం, బాధ్యతలు వంటి అంశాలపై అధికారులు, ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని, కమిటీ వివరాలను నిర్దిష్ట ఫారం ద్వారా సేకరించి సంబంధిత సమాచారాన్ని షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ప్రభుత్వ జిల్లా స్థాయి కార్యాలయాలలో 30 కమిటీలు, ఉప జిల్లాస్థాయి కార్యాలయాలలో 16, ప్రైవేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్, దుకాణాలలో 1 కమిటీ పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ సంస్థలు తమ సంస్థలలో కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పోష్ చట్టం అమలుతో మహిళలకు పని ప్రదేశాలు సురక్షితంగా మారుతాయని, ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు

# ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి



**●కలకొండ రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి.**

జనసముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 3: (కోహెడ ప్రసాదరావు)

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి అన్నారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గౌటే శివరాజ్ పదవీ విరమణ సందర్బంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఇంటర్ విద్యాధికారి, కళాశాల ప్రిన్సిపాల్ కలకొండ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ,పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని,గత 23 సంవత్సరాలుగా వివిధ కళాశాలలో విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నరని అన్నారు. పదవి విరమణ తర్వాత సహితం ఉద్యోగులు తమ సేవలు విద్యార్థులకు, సమాజ సేవకు ఉపయోగించాలని అన్నారు. పదవీ విరమణ పొందుతున్న శివరాజు ని ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ , కళాశాల ఇంన్చార్జి ప్రిన్సిపాల్ యాదగిరి, అధ్యాపకులు రాజమౌళి, రాజేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రజిత, నీరజ, సీతారామయ్య, అశోక్, నరేష్, సుజాత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు,,





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 3:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ 2026 భీమారం మండల స్థాయి పోటీలను బుధవారం రోజున భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడ మైదానంలో సీఎం కప్ మండల కమిటీ సభ్యులు భీమారం తహసిల్దార్ ఎం, సదానందం, ఎంపీడీవో మధుసూదన్, ప్రారంభించారు, ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా భీమారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ నందు, జూనియర్స్, సీనియర్స్ విభాగంలో పోటీలో నిర్వహించడం జరిగిందని ఇందులో గెలుపొందిన వారిని జిల్లా స్థాయిలోనిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ దుర్గం తిరుపతి, దాంపూర్ సర్పంచ్ చేగొండ కుమార్, ధర్మారం సర్పంచ్ దాసరి మణిదీప్, ఎల్కేశ్వరం సర్పంచ్ పర్తిరెడ్డి సువర్ణ-మహేశ్వర్ రెడ్డి, కాజిపల్లి సర్పంచ్ కొండ శ్యామలబి చందు పాల్గొన్నారు

# 34 వ వార్డులో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుండా రాజశేఖర్





**●34 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుండా రాజశేఖర్ (పోతురాజు) బ్రహ్మరథం పడుతున్న 34 వార్డు ఓటర్లు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుండా రాజశేఖర్ (పోతురాజు) ఇంటింటి ప్రచారంలో గెలుపే ధ్యేయంగా దూసుకుపోతున్నారు. ప్రతి ఇంటి గడప తొక్కి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. ప్రతి ఇంటిలోని ఓటర్లందరూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామనీ హామీ ఇస్తున్నారు. 34 వ వార్డు అభ్యర్థి గుండా రాజశేఖర్ ను ఓటర్లు ఆశీర్వదించి గెలుపుకు సహకరిస్తామని హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని చేశారు.

# తహసీల్దార్ ప్రసాద్ రావు చేతుల మీదుగా తెలంగాణ రైతు రక్షణ సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**●రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యం టి.ఆర్.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 3 (జనసముద్రం)

తెలంగాణ రైతు రక్షణ సమితి (టి.ఆర్.ఆర్.ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన క్యాలెండర్‌ను హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా హింగే భాస్కర్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని, రైతుల హక్కుల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా వివిధ కార్యక్రమాలు చేపడుతూ, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

అనంతరం తహసీల్దార్ ప్రసాద్ రావు రైతు నాయకులతో మర్యాదపూర్వకంగా ముచ్చటించి, రైతులకు సంబంధించిన విధివిధానాలపై చర్చించారు. భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాల గురించి ముందుగా అధికార యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు. ప్రజల పట్ల ముందుండి కార్యక్రమాలు చేపడుతున్న రైతు రక్షణ సమితి నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, వేముల శ్రీనివాస్, దూలం ప్రభాకర్, వేముల రమేష్, తక్కెళ్ళపల్లి పుల్లారావు, మేకల మొగిలి, ఆడెపు కపివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# టి జి ఆర్ టి సి రాణిగంజ్ డిపోలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది



3 ఫిబ్రవరిజన సముద్రం సికింద్రాబాద్

టి జి ఆర్ టి సి రాణిగంజ్ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది241వారం

పూలమాలము ఇప్పిచ్చినవారు బి రామచంద్ర కుమార్ ఎన్ బాబు నాయక్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సుద్దాల సురేష్, ఎం గోపి, ఎన్ శీను,వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన పూలమాల నివాళులు

# వింజమూరు దర్గా ఉర్సు, క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్





చింతపల్లి ఫిబ్రవరి 3 జనసముద్రం న్యూస్

చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామంలో నిర్వహించిన హాజ్రత్ దావుద్ షా--వలీ దర్గా ఉర్సు కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీనేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజ్రత్ దావుద్ షా--వలీ దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వింజమూరు గ్రామ సర్పంచ్ యాది గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వింజమూరు ప్రీమియర్ లీగ్ సీజన్2 డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై, విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 14వార్డులకు గాను 117మంది నామినేషన్ వేయగా, సోమవారం విత్ డ్రాలో 64 మంది బరిలో ఉన్నారు. 1వార్డులో 7గురు మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ నుండి వడ్లూరి సరిత, బి ఆర్ ఎస్ నుంచి గుండేటి లావణ్య, బిజెపి పెంచికల రమాదేవి, జనసేన నుండి మంగళపల్లి రాజ మల్లయ్య, ఇండిపెండెంట్ లుగా ప్రణయ్ కుమార్, లక్ష్మి, 2వ వార్డ్ లో 3గురు అభ్యర్థులు బిజెపి నుండి చేపూరి హేమ, బిఆర్ఎస్ మాదూరి సరోజన, కాంగ్రెస్ నుండి కొట్టే సునీత, 3వ వార్డులో ఐదుగురు అభ్యర్థులు, బిఆర్ఎస్ కొమ్మనవేని లక్ష్మి, బిజెపి నుంచి చిల్ల అర్చన, కాంగ్రెస్ నుండి మహేష్ ని సంధ్య, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా చెట్ల రేవతి, మావురపు స్వప్న, 4వ వార్డులో ఐదుగురు అభ్యర్థులు, బీఎస్పీ నుంచి ఎలుగు ఎల్లయ్య, కాంగ్రెస్ నుంచి కనుమల్ల రాజశేఖర్, బిఆర్ఎస్ కొత్తూరి మహేష్, బిజెపి వడ్లూరి సుధాకర్, ఇండిపెండెంట్ గా కల్లేపల్లి కోమలత, 5వ వార్డులో ఆరుగురు అభ్యర్థులు బి ఆర్ ఎస్ కొత్తూరి స్వతంత్ర భారతి, బిజెపి పెద్దెల్లి గీతాంజలి, కాంగ్రెస్ వడ్లూరి అనూష, ఇండిపెండెంట్ లుగా కల్లేపల్లి శ్రీలత, మోదుంపల్లి రాధా, నాయిని సునీత, 6 వ వార్డులో ముగ్గురు అభ్యర్థులు, బిఆర్ఎస్ఒలుగొత్తుల కనుకయ్య, కాంగ్రెస్ ఒలుగొత్తుల సురేష్, బిజెపి సార్ల కనకయ్య, 7వ వార్డులో ముగ్గురు అభ్యర్థులు, బిఆర్ఎస్ కొత్త సుమలత, కాంగ్రెస్ గోస్కుల నిర్మల, బిజెపి గుండేటి అనుదీప, 8వ వార్డులో 6గురు అభ్యర్థులు, జనసేన నుంచి జంగం కళ్యాణ్, బిఆర్ఎస్ బైరా కనకయ్య, బిజెపి రాజన్నల రాజు, కాంగ్రెస్ రాజన్నల విజయ, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నిట్టు వేణు, ముమ్మడి రవి, 9వ వార్డులో ఎనిమిది మంది అభ్యర్థులు, కాంగ్రెస్ నుంచి గుర్రం రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పెద్దెల్లి అనిల్, బిజెపి దుంప వెంకటేష్, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా సంబోజి కవిత, కడారి రాజలింగం, కొత్తూరి శ్రవణ్ కుమార్, శెట్టిపల్లి పద్మ, నాయిని ప్రసాద్, 10వ వార్డులో 5గురు అభ్యర్థులు, బిఆర్ఎస్ అనుమండ్ల రమేష్, బిజెపి గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి గుర్రం సుజిత్, ఇండిపెండెంట్ లు గా మహమ్మద్ షరీఫ్ వద్దిన్, సంబోజి సునీల్, 11వ ముగ్గురు అభ్యర్థులు, బిజెపి అనుకారి సాయి కృష్ణ, బిఆర్ఎస్ మునిగంటి అంజయ్య, కాంగ్రెస్ పిట్టల వెంకటేష్, 12వ వార్డులో 3గురు అభ్యర్థులు, బిజెపి బత్తిని కవిత, కాంగ్రెస్ ముద్దం రాజేశ్వరి, బి ఆర్ ఎస్ మంద పద్మ , 13వ వార్డులో 4గురు అభ్యర్థులు, బిజెపి జిట్ట మంగ, కాంగ్రెస్ సింహాచలం తులసి, బిఆర్ఎస్ మమ్మద్ ఆస్మ, ఇండిపెండెంట్ గా ఏగుర్ల లక్ష్మి, 14వ వార్డులో 4గురు అభ్యర్థులు, బిఆర్ఎస్ అమరగొండ లక్ష్మి, కాంగ్రెస్ నుంచి పెరుమండ్ల మానస, బిజెపి సంఘ లహరిక, ఇండిపెండెంట్ గా వంగ గౌతమి బరిలో ఉన్నట్లుగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. కాగా వీరికి గుర్తులు కేటాయించారు. ఆయా పార్టీల నుంచి బిఫామ్ లు అందించారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 18 వ వార్డు కౌన్సిలర్ పిట్టల బాలరాజ్ సునీత కు శాలువతో సన్మానం ..



జన సముద్రం న్యూస్;

భువనగిరి పట్టణంలోని భువనగిరి మున్సిపాలిటీలోని సంజీవనగర్ హనుమాన్ వాడ. 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలరాజ్ సునీత ముదిరాజ్ మున్సిపల్ కార్యాలయంలో బీఫామ్ సబ్మిట్ చేసిన సందర్భంగా శానువాతో సన్మానించిన ఎండి కరీం ఎండి జానీ గణేష్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అలాంటి వారికి నిద్ర ఎలా పడుతుంది -రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్‌లో ఎప్పుడూ ఏదోఒక అంశం వైరల్‌గా మారుతూనే ఉంటుంది. ఒకప్పుడు బంధుప్రీతిపై నటీనటులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. కొన్ని రోజుల క్రితం వర్కింగ్ అవర్స్ చర్చనీయాంశమైంది. ఇప్పుడు పీఆర్ వ్యవస్థపై అందరూ కామెంట్స్ చేస్తున్నారు. హిందీ చిత్ర పరిశ్రమలో పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయని పేర్కొంటున్నారు. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ (ఘనబశ్రీ్రాతీవవ్ ాఱఅస్త్రప్త) ఓ ఇంటర్వ్యూలో పబ్లిసిటీ సంస్కృతిపై స్పందించారు.

"పీఆర్ వ్యవస్థలు ఒక స్థాయి వరకూ మాత్రమే పనిచేయగలవు. మనం కష్టపడి పని చేసినప్పుడే దానికి తగిన ఫలితం వస్తుంది. గతంతో పోలిస్తే హిందీ చిత్ర పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. డబ్బు చెల్లించి ఇతరులపై బురద చల్లుతున్నారు. ఇంత నెగెటివిటీ సృష్టించే వాళ్లకు నిద్ర ఎలా పడుతుంది. వాళ్లకు మనస్సాక్షి ఉండదా అని ఎప్పుడూ అనుకుంటాను. ఇలాంటివారు ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నేను స్వయంగా ఎదిగి ఈ స్థాయికి వచ్చాను. నాకు పీఆర్ అవసరం లేదు" అని అన్నారు.

ఇక ఫొటోగ్రాఫర్లపై కూడా రకుల్ అసహనం వ్యక్తంచేశారు. తాను ఒకే జీన్స్‌ను నెలకు ఐదు సార్లు వేసుకుంటానని అన్నారు. ఈ విషయాన్ని కూడా ఫొటోగ్రాఫర్లు పరిశీలిస్తున్నారని, వారికి హద్దు ఉండాలని చెప్పారు. తాను దుస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనని తెలిపారు.



# గోల్‌మాల్‌లో విలన్‌గా 'అక్షయ్'?

గతేడాది 'స్కైఫోర్స్', 'కేసరి: ఛాప్టర్ 2', 'జాలీ ఎల్‌ఎల్‌బీ 3'తో పాటు పలు చిత్రాలలో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించాడు బాలీవుడ్ అగ్ర హీరో అక్షయ్ కుమార్. ఆయన తదుపరి సైఫ్ అలీఖాన్‌తో కలిసి 'హైవాన్' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ఆయన ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపించనున్నట్లు ఎప్పట్నుంచో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై చిత్రబృందం నుంచి స్పష్టత రానప్పటికీ.. తాజాగా మరో హిందీ చిత్రంలో అక్షయ్ విలన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. "గోల్‌మాల్' కామెడీ ఫ్రాంచైజీలో భాగంగా 'గోల్‌మాల్ 5' సినిమా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో రోహిత్ శెట్టి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ ప్రతినాయక పాత్ర పోషించనున్నారు. ఇందులో ఆయన పాత్ర కథని నడిపించే తీరు ఆకర్షణగా నిలుస్తాయి. మునుపటి చిత్రాలలోని కామెడీతో పోల్చితే ఇది భిన్నంగా ఉంటుంది. ఈ సినిమా చిత్రీకరణని త్వరలోనే ప్రారంభించనున్నారు"అని సన్నిహిత వర్గాల సమాచారం. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అక్షయ్ 'భూత్‌బంగ్లా', 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్రాలతో త్వరలోనే థియేటర్లలో సందడి చేయనున్నారు.



# పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీకి సూపర్ స్టార్ కానుక

తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలి నిజాయతీని సూపర్ స్టార్ రజనీకాంత్ మెచ్చుకోవడంతో పాటు బంగారు గొలుసును కానుకగా అందించారు. చెన్నై మహానగర పాలకసంస్థలో కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (50) ఇటీవల తనకు రోడ్డుపై దొరికిన 45 తులాల బంగారాన్ని పోలీసులకు అప్పగించి పలువురు మన్ననలు అందుకున్నారు. తాజాగా ఆమెను అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సన్మానించారు. తన ఇంటికి పిలిచి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడిన రజనీకాంత్ ఆమెకు ఒక బంగారపు గొలుసును కానుకగా ఇచ్చారు. ఇక పద్మకు భారత తపాలా శాఖ ఇటీవల అరుదైన గౌరవాన్ని అందించింది. ఆమె ఫొటోతో కూడిన ప్రత్యేక పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఆమెకు రూ.15 లక్షల ప్రమాద బీమా పాలసీని కూడా అందించారు. ఆమెను అభినందిస్తూ ప్రభుత్వం తరపున రూ.లక్ష నగదు బహుమతిని చెక్కు రూపంలో అందించిన సంగతి తెలిసిందే.

# ఓటీటీలో ఈ వారం

కొత్త వారం.. కొత్త కథల కోసం సిద్ధమా? అయితే ఓటీటీలు కూడా విభిన్న కంటెంట్‌తో రెడీ అంటున్నాయి. ఇదంతా ఈ వారాంతం అలరించే కథల గురించే. ఎప్పటిలాగే ఈ వారం కూడా వైవిధ్యమైన సిరీస్‌లు, సినిమాలతో సినీప్రియుల్ని నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి ఓటీటీలు.

## రాజాసాబ్ వచ్చేస్తున్నాడు



"మన టైమ్ స్టార్ట్ అయ్యింది" అంటూ గత నెల థియేటర్లలో 'రాజాసాబ్' చిత్రంతో సందడి చేశారు అగ్రహీరో ప్రభాస్. ఆయన ప్రధాన పాత్రలో మారుతి దర్శకత్వం వహించిన చిత్రమిది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కథానాయికలు. టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. హారర్, కామెడీ, రొమాన్స్.. లాంటి అన్ని రకాల భావోద్వేగాలతో రూపొంది ప్రేక్షకుల ముందుకొచ్చిందీ చిత్రం. ఇప్పుడిది శుక్రవారం నుంచి జియోహాట్‌స్టార్ వేదికగా మీ ఇళ్లలో సందడి చేయడానికి సిద్ధమైంది.



## మూడు ముళ్ల కోసం తిప్పలు

ఓ వైపు కాబోయే భార్య.. మరోవైపు ప్రియురాలు.. ఇలా ఇద్దరి మధ్య నలిగిపోయిన ఓ యువకుడి కథే 'నారీ నారీ నడుమ మురారి' సినిమా. శర్వానంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా సినీప్రియుల్ని నవ్వుల్లో ముంచెత్తింది. ఇందులో ఇద్దరు భామల మధ్య నలిగిపోయే ప్రేమికుడిగా శర్వా కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు. ఈ రొమాంటిక్ కామెడీ సినిమా బుధవారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అలరించనుంది. మరి శర్వానంద్ మూడు ముళ్ల కోసం పడిన తిప్పలేమిటో మీరూ చూసేయ్యండి.




# దలైలామాకి కమల్ హాసన్ అభినందనలు


సంగీత ప్రపంచంలోనే గ్రామీ అవార్డుల వేడుకను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటారు. ఇందులో భాగంగానే 68వ గ్రామీ అవార్డుల వేడుకలు అమెరికాలో ఘనంగా జరిగాయి. ఎంతో మంది సంగీత ప్రియుల మధ్య సందడిగా జరిగిన ఈ అవార్డుల ఉత్సవంలో టిబెట్ బౌద్ధమత గురువు దలైలామాకు ప్రత్యేక గౌరవం లభించింది. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ విభాగంలో ఆయనను గ్రామీ అవార్డు వరించింది. 'మెడిటేషన్- ది రిఫ్లెక్షన్స్ ఆఫ్ హిజ్ హోలీనెస్ ది దలైలామా' అనే ఆల్బమ్‌కు గాను దలైలామాకు ఈ పురస్కారం దక్కింది. 90ఏళ్ల వయసులో తొలి గ్రామీ అవార్డు అందుకుని అందరి దృష్టినీ ఆకర్షించిన దలైలామాకు అగ్రహీరో కమల్‌హాసన్ అభినందనలు తెలిపారు. "ప్రపంచలోని మేధో నాయకులలో ఒకరు.. గౌరవనీయమైన కళాకారులతో చేరడం చూసి గర్వపడుతున్నా. ఆయన పదాలు ప్రపంచ సంగీతానికి మరింత అర్థాన్ని జోడిస్తాయ"ని ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు కమల్ హాసన్. ఈ ఏడాది భారత దేశం నుంచి ప్రముఖ సితార్ వాయిద్య కళాకారిణి అనౌష్క శంకర్, సిద్ధాంత్ భాటియా, చారుసూరి పలు విభాగాల్లో నామినేషన్లు దక్కించుకున్నప్పటికీ గ్రామీ పురస్కారాన్ని సొంతం చేసుకోలేకపోయారు. అనౌష్క శంకర్ 'దే బ్రేక్', 'చాప్టర్ 3: వి రిటర్న్ టు లైట్' అనే ఆల్బమ్స్‌కి గానూ రెండు నామినేషన్లు అందుకున్నారు.

# అది నా వ్యక్తిగత విషయం

త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతుందంటూ నటి మృణాల్ ఠాకూర్ వరుసగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ వార్తలను మృణాల్ ఖండించింది. సిద్ధాంత్ చతుర్వేది ఆమె జంటగా నటించిన చిత్రం 'దో దివానే సెహర్ మే'. ఈ సినిమా ఈ నెల 20న విడుదలకానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో దీనిపై స్పందించింది మృణాల్. ప్రేమికుల రోజున మీ వివాహమంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వార్తలపై మీ స్పందనేంటి.. అనే ప్రశ్నకు "నన్ను ఎవరూ పిలవలేదు ఆ పెళ్లికి. నేను ఈ రూమర్స్ అన్నీ చూస్తూ చాలా నవ్వుకుంటున్నాను. ఇలాంటివి సృష్టిస్తున్న వాళ్లందరికీ థ్యాంక్స్. మీరంతా నా కోసం ఫ్రీ పీఆర్ చేస్తున్నారు. దీనిపై నేను చెప్పాలనుకుంటున్నదేంటంటే.. మీరు అనుకుంటున్నట్లు అది నిజం కాదు. కావాలంటే ఫిబ్రవరి 14న మీరే చూస్తారు. నేను పెళ్లి చేసుకుంటే ఆ వార్తని శ్రీ గణేశుడితో పాటు అభిమానులతోనూ తప్పకుండా పంచుకుంటాన"ని మృణాల్ చెప్పుకొచ్చింది.ఇప్పుడు మీ జీవితంలో ప్రేమ ఉందా? అనే ప్రశ్నను మృణాల్ 'అది వ్యక్తిగత ప్రశ్న' అంటూ చిరునవ్వుతో దాటవేసింది. గతంలోను మృణాల్ ఓ ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించింది. తనది దూకుడు స్వభావమని, నటించడం అతనికి ఇష్టంలేదని చెప్పడంతో బ్రేకప్ చెప్పినట్టు తెలిపింది. అతను పెరిగిన కుటుంబ వాతావరణం వల్ల తన మనస్తత్వం అలా ఉందని అతని తప్పేం లేదని.. భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారని విడిపోయామని పంచుకుంది. ఈ నిర్ణయం పట్ల తను ఏ మాత్రం బాధపడలేదని వెల్లడించింది.



## మామిడి శ్రీనివాసులు కు అశ్రునివాళి



**ఒంటిమిట్ట , జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 3:**
తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలందించిన సీనియర్ నాయకుడు, ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీకి ఏడుసార్లు అధ్యక్షుడిగా సేవలందించిన మామిడి శ్రీనివాసులు మంగళవారం మధ్యాహ్నం 3:45 కి స్వర్గస్తులయ్యారు.
పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు,
కార్యకర్తలకు మార్గదర్శి, అందరితో స్నేహపూర్వకంగా మెలిగిన వ్యక్తి, సేవాభావం, నిబద్ధత, సరళత ఆయనకు గుర్తింపు తెచ్చాయి. ఆయన మృతి ఒంటిమిట్ట రాజకీయాల్లో తీరని లోటు.
ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ
కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య వేరువేరు ప్రకటనలో తెలిపారు.

## గంజాయి తోటపై ఖాకీల వేటు: పొలంలో సాగు..
## కొత్తకోటలో విక్రయం.. ఐదుగురు మత్తు బాబులు కటకటాల్లోకి!

**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా, ఎస్ పి.**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 03:**
అన్నమయ్య జిల్లాలో గంజాయి సాగు చేస్తూ, విక్రయిస్తున్న ఒక భారీ ముఠా ఆట కట్టించారు పోలీసులు. మంగళవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు కేసు వివరాలను వెల్లడించారు.
**అసలేం జరిగిందంటే:**
పీటీఎం మండలం మల్లెల గ్రామానికి చెందిన
వెంకటరమణారెడ్డి అనే వ్యక్తి తన పొలంలో
గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సాగు చేస్తున్నాడు. ఆ పంటను డబ్బు ఆశ చూపి సురేంద్ర, అఫ్రీద్, పురుషోత్తం, ఆదిల్ అనే యువకుల ద్వారా మార్కెట్లోకి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న బి. కొత్తకోట పోలీసులు నిఘా ఉంచి, ముఠా సభ్యులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 10 లక్షల విలువైన 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఎన్ డి పీఎస్ చట్టం కింద కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేశారు.
"యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేసే మత్తు పదార్థాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. సాగు చేసినా, అమ్మినా జైలు శిక్ష తప్పదు" అని ఎస్పీ గారు హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన మదనపల్లి డిఎస్పీ మహేంద్ర, బి.కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం






**మైలవరం,ఫిబ్రవరి: 3 ( జనసముద్రం న్యూస్ ప్రతినిధి )**
కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న, మై భారత్ (మై భారత్) కార్యక్రమం భాగంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం(03-02-2026 నుండి 07-02-2026) ఐదు రోజుల పాటు జరుగనుంది. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా స్టేట్ యన్.యస్.యస్ ఆఫీసర్ డా.యమ్.సుధాకర్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల యువత మధ్య సాంస్కృతిక అవగాహన, జాతీయ సమగ్రతను మరియు 'ఏకభారతం-శ్రేష్ఠభారతం' స్ఫూర్తిని పెంపొందించడానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా
యువకులు వేరే రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు, జీవనశైలి మరియు సామాజిక-ఆర్థిక అంశాలను ప్రత్యక్షంగా అనుభవిస్తారు అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్ర నుండి 37 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు, వారికి ఆంధ్ర రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సామాజిక జీవన విధానం గురించి అవగాహన పొందుతారు . కేరళ రాష్ట్ర నుండి వచ్చిన యువతతో పరస్పర సంభాషణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వర్క్‌షాపులు, చర్చా వేదికల ద్వారా జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోనున్నారు మరియు ఆంధ్రలోని చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత గల ప్రాంతాలను సందర్శించి, రాష్ట్ర అభివృద్ధి నమూనాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలు విధానాలపై అవగాహన పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అధికారి శ్రీ సుంకర రాము మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి భావన, భిన్నత్వం లో ఏకత్వం అనే ఆలోచన మరింత బలపడిందని, ఇలాంటి కార్యక్రమాలు యువతను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మై భారత్ కోఆర్డినేటర్ వినోద్ ఎన్టీఆర్జిల్లా.యన్.యస్.యస్.ఆఫీసర్డా.రమేష్.ఎ.పి. యస్.యస్.డి.సి.కళాశాల అసిస్టెంట్ యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, శీలం ఉమా మహేశ్వర రెడ్డిమరియు కేరళ రాష్ట్ర విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత ఆక్యూ ప్రెషర్ చికిత్స శిబిరం



**జనసముద్రం న్యూస్,పరవాడ,విశాఖపట్నం,ఫిబ్రవరి4**
పరవాడ మండలం పవర్ సిటీలో గల సద్గురు పాదుకా క్షేత్రం నందు శ్రీ శిరిడి సాయి సేవా ట్రస్ట్ 33 వ వార్షికోత్సవము సందర్భంగా ఫిబ్రవరి 1,2 తేదీలలో ఆయుష్ పునరుజ్జీవ వైద్య కేంద్రం చైర్మన్ వైద్యరత్న డాక్టర్ దేవరపల్లి శ్రీనివాసరావు బృందం చే ఉచిత హెల్త్ చెకప్ హెల్త్ కన్సల్టెన్సీ మరియు ఆక్యు ప్రెజర్ చికిత్స లు నిర్వహించారు.
ఈ శిబిరంలో సుమారు 150 మంది సేవలో ఉపయోగించుకున్నారు.
ట్రస్టు సత్సంగశీ లో భాగంగా మన సా శీప్రదాయం ఆరోగ్యం పరిరక్షణ పై డా. శ్రీనివాస్ ఆరోగ్య సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీ పూర్ణ చంద్రరావు గురువుగారు చేతుల మీదుగా సత్కారం చేసి జ్ఞాపికను అందచేశారు. ఈ శిబిరంలో హెల్త్ కన్సల్టెంట్ డాక్టర్ ఆదిత్య రంగనాథ్, డైట్ అండ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ చాందిని మరియు అమృత పాల్గొని సేవలందించారు.

## సౌత్ జోన్ పరిధి క్రీడాపోటీలలో ఎస్ ఎస్ కే విద్యార్థుల ప్రతిభ.

**మైలవరం, ఫిబ్రవరి 3: ( జనసముద్రం న్యూస్ ప్రతినిధి ):**
నెల్లూరులోని సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అండర్ 14 మినీ సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు రన్నర్స్ గా నిలిచారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో స్థానిక ఎస్ఎస్ కే విద్యార్థులు ఆరుగురు పాల్గొన్నారు. ఎన్టీఆర్, కృష్ణ జిల్లాలలో ఉన్న 14 మంది ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఎంపిక చేశారు. అందులో స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి ఆరుగురు క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఆడారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన ఈ ఆరుగురు క్రీడాకారులను స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి మోహనరావు, కరస్పాండెంట్ భావన అభినందించి వారికి మెడల్స్ ప్రతిభ సర్టిఫికెట్స్ అందించి అభినందించారు. ఈ విద్యార్థులను క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇచ్చిన తుపాకుల కిషోర్ ను కూడా గొల్లపూడి మోహన్ రావు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో తనిఖీ చేశారు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఫిబ్రవరి 03,**
ఏలూరు జిల్లా , బుట్టాయిగూడెం మండలం, దొరమామిడి గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నభోజనపథకాన్ని పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం నాడు ఆకస్మికంగా పరిశీలించారు,
ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా వంటశాలను సందర్శించి, భోజనం తయారు చేసే విధానం, ఉపయోగిస్తున్న నాణ్యత గల పదార్థాలు, పరిశుభ్రత ప్రమాణాలను నేరుగా పరిశీలించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన పథక పట్టిక ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అన్న విషయాన్ని విద్యార్థులను నేరుగా అడిగి
తెలుసుకున్నారు, విద్యార్థులకు అందుతున్న
భోజనంపై వారు సంతృప్తిగా ఉన్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, విద్యా నాణ్యత, అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఉపాధ్యాయులు, నిర్వాహకులతో చర్చించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ:**
"గిరిజన విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యంగా, సమయానికి అందించాల్సిన బాధ్యత అందరిదీ. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలి. ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి
సత్యనారాయణ రాజు, తీగల గోపాలకృష్ణ, జి.ఎస్.



నాయుడు, మనోహర్, పూనెం రాజా, ఏలేటి ఏడుకొండలు, దాసరి మాణిక్యాలరావు, గురజాల వెంకటేశ్వరరావు, తుష్టి చిన వెంకటేశ్వరరావు, కైగాల సూరిబాబు, మడివి నాగ దుర్గారావు, జోడే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏజన్సీ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది ఎమ్మెల్యే చిర్రి.బాలరాజు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఫిబ్రవరి 03,**
ఏలూరు జిల్లా, బుట్టాయగూడెం మండల, పరిధిలోని దొరమామిడి నుండి ఆలివేరు వరకు పీఆర్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల అంచనా
వ్యయంతో చేపడుతున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే చిర్రి.బాలరాజుకు గ్రామస్థులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
అలాగే అంతర్వేదిగూడెం గ్రామంలో నూతనంగా
నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు రిబ్బన్ కటింగ్ చేశారు, ఈ రోడ్లు వల్ల ఏజన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, విద్య, వైద్యం, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు



ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు,
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని, ముఖ్యంగా ఏజన్సీ ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని అన్నారు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు తీసుకొస్తామని, పోలవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు,
ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మెట్టబుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం. కృష్ణ, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, తీగల గోపాలకృష్ణ, జి.ఎస్. నాయుడు, మనోహర్, పూనెం రాజా, ఏలేటి ఏడుకొండలు, దాసరి మాణిక్యాలరావు, గురజాల వెంకటేశ్వరరావు, తుష్టి చిన వెంకటేశ్వరరావు, కైగాల సూరిబాబు, మడివి నాగ దుర్గారావు, జోడే కృష్ణమూర్తి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొగాకు పై ఎక్సైజ్ డ్యూటీ రద్దు - ధన్యవాదాలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
## పొగాకుపై విధించిన 18% ఎక్సైజ్ డ్యూటీ రద్దు చేసిన కేంద్రం.



**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 03,**
ఏలూరు జిల్లా బ్రాండ్ లేని మరియు రిటైల్ ప్యాకింగ్ లేని తయారీ చేయని పొగాకు (unmanufactured tobacco)పై విధించిన 18% ఎక్సైజ్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈమేరకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. 2025 డిసెంబర్ నాటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. దీనిపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన విజ్ఞప్తులను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల, రైతుల విజ్ఞప్తులను మన్నించి పొగాకుపై సుంకాన్ని తొలగించినందుకు ప్రధానికి, కేంద్ర మంత్రులకు, ప్రభుత్వానికి ఎంపీ ధన్యవాదాలు తెలిపారు, రైతుల పోరాటం, ఎంపీ మద్దతు.. పొగాకు రైతులు, రైతు సంఘాల నేతలు జనవరి మొదటి వారంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఏలూరు లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సుంకాల పెంపు ప్రభావంతో పొగాకు వేలం జరిగే ఫిబ్రవరి-మార్చిలో కొనుగోలుదారులు ఆసక్తి చూపకపోతే ధరలు పడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆ సందర్భంగా ఎంపీ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రధానికి కేంద్ర మంత్రులకు లేఖలు రాయటంతోపాటు, ఢిల్లీలో కేంద్ర మంత్రులను స్వయంగా కలిసి సమస్యను
వివరించారు. ఎంపీ సూచన మేరకు ఏపీకి చెందిన రైతులు కూడా కొద్ది రోజుల క్రితం కేంద్ర ఆర్థిక మంత్రిని, ఎంపీ లను కలిసి స్వయంగా విజ్ఞప్తి చేశారు. ఈ ట్యాక్సుల పెంపుతో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఈ కొత్త పన్నులను పునఃపరిశీలించాలని విన్నవించారు.
దీనిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా
స్పందించారు. ఏలూరు ఎంపీ చొరవ ఫలితంగానే పొగాకు రైతులకు ఊరట కలిగించే నిర్ణయం వచ్చిందని భావిస్తున్నారు. పొగాకుపై, పొగాకు ఉత్పత్తులపై అదనంగా విధించిన జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని తగ్గించాలని ప్రధాన మంత్రికి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి, వాణిజ్య శాఖ మంత్రికి, ఇటీవల తాను లేఖ రాసిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో గుర్తు చేశారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఫ్లూక్యూర్డ్ వర్జీనియా (FCV) పొగాకు పండించే రైతుల కష్టాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రులకు, ప్రధానికి సుదీర్ఘ లేఖలు రాసారు. అందులో, ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి అప్పుల పాలవుతున్న పొగాకు రైతులకు ఈ పన్ను పెంపు తీరని భారంగా మారుతుందని ఎంపీ పేర్కొన్నారు. 2014లో 22 శాతం పన్ను
పెంచినప్పుడే ముడి పొగాకు ధరలు 20 నుంచి 30 రూపాయలకు తగ్గాయని, ఇప్పుడు పెంచిన పన్నుల వల్ల కిలోకు 60 నుంచి 70 రూపాయల వరకు తగ్గిపోతాయని ఎంపీ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పాటు జింబాబ్వే, మలావి, బ్రెజిల్, మొజాంబిక్ వంటి దేశాలలో రికార్డు స్థాయిలో
పొగాకు ఉత్పత్తి జరుగుతున్న కారణంగా భారత్ నుంచి ఎగుమతి మార్కెట్లు కూడా ఒత్తిడికి గురవుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ఎక్సైజ్ సుంకం పెంపు ఇతర దేశాల నుంచి అక్రమ పొగాకు రవాణాకు కూడా కారణం అవుతుందన్నారు.
ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని పెంచిన ఎక్సైజ్ సుంకాలను సమీక్షించాలని కేంద్ర మంత్రులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు, రైతులకు ఊరట: ఎంపీ విజ్ఞప్తులు, రైతుల ఆందోళనలతో కేంద్రం పునః పరిశీలన చేసి, పెంచిన పన్ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, సిగరెట్లపై పన్నులు యథాతథంగా కొనసాగుతాయి, ఈ మినహాయింపు బ్రాండ్ పేరు లేని మరియు రిటైల్ అమ్మకం కోసం ప్యాక్ చేయని పొగాకుకు మాత్రమే వర్తిస్తుంది. అధిక పన్నుల కారణంగా రైతుల ఆదాయం తగ్గుతుందని ఆందోళనల నేపథ్యంలో, ఈ నిర్ణయం పొగాకు సాగుదారులకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రైతులకు కేంద్ర నిర్ణయం పెద్ద ఉపశమనంగా చెప్పవచ్చు. ఈ చర్య పొగాకు మార్కెట్‌ను స్థిరీకరించడానికి మరియు రైతుల జీవనోపాధిని రక్షించడానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇది పొగాకు రైతులపై పన్ను భారాన్ని తగ్గిస్తుంది, పొగాకు రైతుల హర్షం.. పన్ను పెంపుతో రైతులకు జరిగే నష్టాన్ని ప్రధాని దృష్టికి, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకు వెళ్ళి ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకొనేలా కృషి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా, ఇతర పార్లమెంట్ సభ్యులు, పొగాకు బోర్డు చైర్మన్ కు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి పొగాకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## మైలవరం నియోజకవర్గంలో ఇప్పటికి రూ.12.94 కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు

**- పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి.**
**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**
**- తాజాగా 51 మందికి రూ.35.57లక్షలు మంజూరు.**

**మైలవరం ఫిబ్రవరి 3 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
మైలవరం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికి రూ. 12,94,28,640లుకోట్లసీఎంఆర్ఎఫ్మంజూరు అయినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ .వెల్లడించారు.
మైలవరంనియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో తాజాగా51మందికిరూ.35,57,810లుఆర్థికసాయం తాజాగా మంజూరైంది.
మైలవరంపట్టణంలోనిశాసనసభ్యుడుకార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ .చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సహాయం నిజమైన



భరోసాగా నిలుస్తోందన్నారు.
పేదల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యతఅని, అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వ సహాయం తప్పకుండా అందేలాకట్టుదిట్టమైనచర్యలుతీసుకుంటున్నామన్నారు.
రెడ్డిగూడెం మండలంలోని 9 మందికి రూ.2.77 లక్షలు మైలవరంమండలంలోని 10 మందికి రూ.3.27 లక్షలు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ.4.07 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 7గురికి రూ.3.10 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని



ముగ్గురికి రూ.72వేలు, మొత్తం 38 మందికి రూ.13.96 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.
ఇవికాక మరో 13 మందికి రూ.21.61 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్ బి పోటీలలో ఎస్ ఎస్ కే విద్యార్థుల జయకేతనం



**మైలవరం, ఫిబ్రవరి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి :**
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) డెమొక్రటిక్ నిర్వహించిన స్పెల్ బి పోటీలలో ఎస్ ఎస్ కే విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జరిగిన ఈ పోటీలలో జి కొండూరు, మైలవరం, ఏ కొండూరు, రెడ్డిగూడెం మండలాల స్థాయిలోని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో స్థానిక ఎస్ ఎస్ కే ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు 16 మంది తమ ప్రతిభను కనపరిచి విజేతలుగా నిలిచారు. వీరంతా జిల్లా స్థాయిలో త్వరలో జరిగే స్పెల్ బి పోటీలలో పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి మోహనరావు తెలియజేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులందరినీ మోహనరావు తోపాటు పాఠశాల కరస్పాండెంట్ భావన అభినందించి వారికి బహుమతులు ప్రతిభ సర్టిఫికెట్లను అందజేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన టీచర్లను వారికి సహకరించిన సిబ్బందిని సైతం అభినందించారు.

## 9వ వార్డులో జరిగిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పిబ్రవరి 3;**
పల్నాడు జిల్లా థమాచర్ల పట్టణంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో 9వ వార్డులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, మున్సిపల్ కమీషనర్ వేణుబాబు,సంబంధిత బూత్ ఇంఛార్జ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, 9వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు "ఇది మంచి ప్రభుత్వం,అభివృద్ధే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యంప్రజలే ప్రాధాన్యం, మాచర్ల అభివృద్ధి బాటలో మరో కీలక అడుగు పడిందని అని అన్నారు.

## వైసీపీ పార్టీ 11 మంది ఎమ్మెల్యేలతో ఈ నెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలి

**శ్రీవారి లడ్డు కల్తీపై చర్చించాలి : జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బూస రామాంజనేయులు డిమాండ్**




**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 3;**
ఈ నెల 11న జరగనున్న అసెంబ్లీ సమావేశాలకి వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు హాజరై శ్రీవారి లడ్డు ప్రసాదం సిబిఐ దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన సిట్ నివేదిక పై చర్చించాలని బూస రామాంజనేయులు సవాల్ విసిరారు. రాష్ట్రంలో ప్రతి సమస్యకు కులరంగు తో రచ్చ చేయాలని వైసిపి నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి, అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే వైసీపీ నాయకుల కుటిల ప్రయత్నాలను కూటమి నాయకులు తిప్పి కొట్టాలని రాష్ట్ర అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని
అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయాన్ని అదేదో గుడి.. అదేదో లడ్డు.. అంటూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరిని కించపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు.
జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో కల్తీ నెయ్యితో లడ్డు తయారీ మరియు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అంశాలను చర్చించాలని తీర్మానించడం అభినందనీయమని జనసేన పార్టీ మాచర్ల సమన్వయకర్త బూస రామాంజనేయులు పేర్కొన్నారు.

## ఏపియూడబ్ల్యూజే 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన పల్నాడు జిల్లా కలెక్టర్




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, పిభ్రవరి 3;**
ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 2026 నూతన సంవత్సర డైరీ ని మంగళవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నర్సరావుపేట పట్టణం లోని జిల్లా కలెక్టరేట్ లో ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమం లో ఏపియూడబ్ల్యూజే జిల్లా సెక్రటరీ నాగరాజు, గౌరవ అధ్యక్షులు జగన్, నరసరావుపేట అధ్యక్ష, కార్యదర్శి అప్పారావు, బుజ్జి బాబు, సభ్యులు, కోటేశ్వరచారి తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల అభివృద్ధిలో మరో ముందడుగు
## 16,17వ వార్డుల్లో జరిగిన డ్రైనేజీ కాలువల ప్రారంభోత్సవం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పిభ్రవరి 3;**
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 16,17 వార్డు లలో డ్రైనేజ్ కాలువల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్
మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ కమీషనర్ వేణుబాబు, మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, బండ్ల బ్రహ్మం, కంభంపాటి చంటి, గాజుల గణేష్, 15వ వార్డు కౌన్సిలర్, కొమెర చందు, షేక్ మీరావలి పలువురు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు "ఇది మంచి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యం -అభివృద్ధి బాటలో మాచర్ల" అని అన్నారు.

## మాచర్ల విద్యుత్ శాఖ (ఈఈ)ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సింగయ్య కు ఘన సత్కారం




**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 3 ;**
పల్నాడు జిల్లా నరసరావుపేటలో26-2. 2026న జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఉత్తమ అధికారిగా పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృత్తికా శుక్లా చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూతలపాటి సింగయ్యను మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాచర్ల వారి కార్యాలయం నందు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకోవటం సంతోషంగా ఉందని ఆయన ఆఫీసుకు వచ్చే వినియోగదారుల సమస్యలను క్షుణ్ణంగా విని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వినియోగదారుల మన్ననలు పొందిన అధికారి సింగయ్య అని భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని ఇంకా ఉన్నత అధికారిగా ప్రమోషన్లు పొందాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. అభినందనలు తెలియజేసిన వారిలో ఏపీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్టు వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్ గణేషన్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ్ళ రాజారావు తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం కోట్లు కొలగొట్టడానికే ఆయుధ డిపో
## రైతు సమావేశంలో మాట్లాడుతున్న ఇళ్ల. భాస్కరరావు.

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 03,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం
బోడిగూడెంలో రైతు సభలో ఉద్యమానికి సంఘీభావం తెలుపుతున్న నేతలు,నావి ఆయుధ డిపో నిర్మాణం ప్రాజెక్ట్ వేలకోట్ల రూపాయలు కొల్లగొట్టడానికేనని అతిరాస కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం బోడి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పోలవరం,గోపాలపురం నియోజకవర్గాల రైతు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. నాలుగు నుంచి ఆరువందల ఎకరాల లోపు సరిపోయే నేవీ ఆయుధ డిపోకి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన ప్రాంతంలో భూసేకరణ అనేది తీవ్రమైన సందేహాలను కలగజేస్తుందన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రం ద్వారా 1200 ఎకరాలను సేకరించాలనుకోవడం వేలకోట్ల రూపాయలను కొల్లగొట్టడానికేనని అన్నారు.
ప్రభుత్వానికి చెందిన వేలాది ఎకరాల భూములు ఉన్నప్పటికీ రైతుల భూములను కొనుగోలు చేసే ప్రక్రియలో ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు



నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు గోల్మాల్ చేసి ప్రభుత్వ ధనాన్ని దండుకోవడానికి వేస్తున్న ఎత్తుగడలలో ఇదొక భాగం అన్నారు. దాదాపు పది గ్రామాలు డిపో ఏర్పాటు వలన నిర్వీర్యం అవుతాయనిప్రజలమనుగడలేకుండాపోతుందన్నారు. హ్యూమన్ రైట్స్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రాజేష్ మాట్లాడుతూ మానవ హక్కులను కాలరాసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందనీ, గ్రామసభలు నిర్వహించకుండానే ఏకపక్ష ధోరణితో కేంద్రం మెప్పుకోలు కోసం ప్రయత్నిస్తోందన్నారు. సంఘటితంగా ఉన్న రైతులలో విభేదాలు సృష్టించడానికి ఎంపీ మహేష్ యాదవ్ రైతులను ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. బుట్టాయిగూడెం మండలాలకు చెందిన కిరాయి మనుషులను కొయ్యలగూడెం మండల రైతాంగానికి చెందిన వారీగా చూపించి భూములు ఇవ్వడానికి ఒప్పందమేనంటూ వారితో చెప్పిస్తున్నారని గిరిజన రైతు నాయకులు మండిపడ్డారు. రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించడానికి వెనుకడుతున్నారని, ఇదే ఉద్యమ స్ఫూర్తితో, ఐక్య కార్యాచరణతో ముందుకు సాగి ఉద్యమాన్ని ప్రజల మద్దతుతో ముందుకు తీసుకువెళ్లాలని నేతలంతా తీర్మానం చేస్తూ సంఘీభావం ప్రకటించారు. సిపిఐ, అఖిలభారత కిసాన్ మజ్దూర్ యూనియన్, ఏఐకేఎంఎస్, పౌర హక్కుల నేతలు, మండవ కృష్ణ చైతన్య, బండి వెంకటేశ్వరరావు, కారం ధారయ్య, టి కృష్ణ, రైతు నాయకులు సంసాని కిషోర్, జక్కు పెద్ద వెంకన్న, టి ఆంజనేయరాజు, జెవి రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యలను ఖండించిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు..



**మైలవరం,ఫిబ్రవరి :3 జనసముద్రం న్యూస్ ప్రతినిధి :**
భావవ్యక్తీకరణ స్వేచ్ఛ దుర్వినియోగం చేసింది మీరు కృష్ణ ప్రసాద్..మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నయవంచకుడని మాట్లాడావ్..
మీ నోటి దూల ఏంటో అందరికీ తెలుసు - మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక, వారి ముందే లకారం.. బూతులు మాట్లాడిన సంగతి మరిచారా..?
ఆ వెంకటేశ్వర స్వామి జోలికి వెళ్లి మహాపాపం చేసారు మీ ప్రభుత్వం, ఆయన ఆగ్రహంతో మీ రాజకీయ పతనం ఖాయం..కృష్ణ ప్రసాద్ గుర్తుపెట్టుకోవాలి.
జోగి రమేష్ బడుగు బలహీన వర్గాలు నాయకుడే., 83 రోజులు జైలు చేసింది మీ అక్రమ కేసుల వలన నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు.గతంలో ఎప్పుడు ఇలాంటి దాడులు మేము చూడలేదు..కేవలం మీరు ఎమ్మెల్యే అయ్యాకే ..ఆనాడు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను వాడుకుని, ఉసుగొలిపి, దేవినేని ఉమా పై దాడులు చేయించి, జైలుకు పంపావు.
ఈనాడు తెలుగుదేశం పార్టీ నాయకులను ఉసిగొలిపి జోగి రమేష్ ఇంటి మీద దాడులు చేయించావు.
మా నియోజకవర్గంలో ఇలాంటి నీచ సాంస్కృతి మీరు ఎమ్మెల్యే అయ్యాకే జరిగాయి, జరుగుతున్నాయి.
ఏంటి జోగి రమేష్ ఇంటి మీద దాడి అని నీకు తెలియదా..? స్వయంగా మీరు మరియు కార్యాలయం నుండి ఫోనులు చేసి దాడికి వెళ్ళమని చెప్పలేదని..అయ్యప్ప స్వామి సాక్షిగా ప్రమాణం చేయండి.ముమ్మాటికీ మీ ప్రోద్భలంతోనే జోగి రమేష్ ఇంటి మీద దాడి జరిగింది.మైలవరం నియోజకవర్గ మండల పార్టీల అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, సొసైటీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, చైర్మన్లు మరియు వివిధ హోదల నాయకులు దాడిలో ఉన్నారు... మీరు చెప్పకుండా, మీకు తెలియకుండా వెళ్ళారా..?మీ మాటలు విని దాడులకు వచ్చిన వారు రానున్న రోజుల్లో చట్టం ముందు సమాధానం చెప్పాలసిందే., శిక్షలకు సిద్ధం కావాల్సిందే.మా నాయకుడు జోగి రమేష్ మీ లోకేష్ గారికి చెప్పినట్టుగా వసంత కృష్ణ ప్రసాదు మీకు మేము చెప్తున్నాం గుర్తుపెట్టుకోండి ఆ ఇంటికి ఈ ఇల్లు ఎంత దూరమో - ఈ ఇంటికి ఆ ఇల్లు అంతే దూరం.
మీ అహంకారంతో మీకు వై.యస్.జగన్ గారి పై ఎన్ని వ్యాఖ్యలు చేశారో మా దగ్గర మీరు మాట్లాడిన రికార్డులు అలాగే ఉన్నాయి, సమయం వచ్చినప్పుడు మీ అహంకారానికి ప్రజాక్షేత్రంలో తప్పక బుద్ది చెబుతాం.
చివరగా ఒక్క మాట వసంత వెంకట కృష్ణ ప్రసాదు గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి, మీకు గౌరవం ఇస్తాం, మీరు కూడా అలాగే హుందాగా ప్రవర్తించండి. అంతే కాని అహంకారంతో దిగజారిపోయి మాట్లాడొద్దు.

## శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులతో అన్నమయ్య జిల్లా ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి
## ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి మండిపల్లి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ పిబ్రవరి 3**
మంగళవారం మధ్యాహ్నం పట్టణంలోని సమిష్టి కృషితో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి తో పాటు ప్రతిష్టకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి . రాయచోటి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నూతన కార్యవర్గ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ మనోజ్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస ఆలయ అభివృద్ధి కి కృషి చేయాలని వారు సూచించారు.. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఆలయం వీరభద్ర స్వామి దేవాలయం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలలోనే నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి ,దూపదీప నైవేద్యాలకు దేవాదాయ,టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఈనెలలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి సమస్యలు లేకుండా విజయవంతం చేసేలాఅందరూబాధ్యతగావ్యవహరించాలన్నారు.
రాబోవు రోజుల్లో వీరభద్ర స్వామి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నీ నూతన చైర్మన్ మనోజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఆలయ పర్యవేక్షణ అధికారి రమణారెడ్డి అర్చకులు ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు.
ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## పవళింపు సేవతో ముగిసిన శ్రీ సత్యదేవుని బ్రహ్మోత్సవాలు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.03.**
రెండో అన్నవరంగా ప్రసిద్ధి గాంచిన గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి 73వ బ్రహ్మోత్సవాలు స్వామివారి పవళింపు సేవతో వైభవోపేతంగా ముగిశాయి. మాజీ సర్పంచి చాపరాల బాలాజీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీ సత్యదేవుని మంగళవారం ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ వారు ఆలయ మర్యాదలు చేశారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను వేద పండితుడు రొంపిచర్ల శ్రీనివాసాచార్యుల బందం వేద మంత్రోచ్ఛరణ నడుమ చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.
కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, ఆలయ చైర్మన్ కొప్పురావూరి రవి, ధర్మకర్తలు మురాల నరేష్, బాకీ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3:**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి పత్రికా ప్రకటన 16 వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి దీ=రా లోకి భారీ చేరికలు హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఒంటెద్దు ఒంటెద్దు నరసింహారెడ్డి గారి సమక్షంలో 16వ వార్డు నక్క బాలు గౌడ్ అప్పనబోయన సతీష్ గౌడ్ అప్పన బోయిన కోటయ్య గౌడ్ మామిడి వేణు లింగం రాంబాబు రామ్ శెట్టి శ్రీను పోటు సతీష్ కుమ్మరి కుంట్ల కార్తీక్ గోధుమల లక్ష్మణ్ కుటుంబాలకు చెందిన వారు 16వ వార్డు దీ=రా పార్టీ అభ్యర్థి చిట్టిపోతుల భద్రమ్మ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీలో జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో జక్కుల నాగేశ్వరరావు ఉప్పల సైదిరెడ్డి గారు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి గారు బెల్లంకొండ అమర్ గౌడ్ చిట్టిపోతుల రమేష్ పారేపల్లి నరసింహారావు రామిశెట్టి రాము తూముల శ్రీను ఆకుల రాము షేక్ బాజీవుల్ల రామిశెట్టి ఉపేందర్ రామిశెట్టి మురళి రామిశెట్టి వెంకటేశ్వర్లు ఉదారి మురళి అనేక మంది టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# “లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలి“







**పెంటపాడు,జనసముద్రం న్యూస్ ప్రజాప్రతినిధి:**
పెంటపాడు పప్రజాసంఘాల కార్యాలయం నుంచి ర్యాలీగా పెంటపాడు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించాము
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కో కన్వీనర్ జె. శ్యామల కుమారి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో తన మంద బలాన్ని ఉపయోగించి 2020లో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని 2025 నవంబర్ 21వ తేదీన అన్ని రాష్ట్రాల్లో లేబర్ కోర్స్ ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు జారీ చేసింది అని అప్పటినుంచి ఈ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రం చెప్పింది తడువుగా ఈ రాష్ట్రంలో కార్మిక చట్టాలు మార్పుని అమలు చేయడానికి పెద్ద ఎత్తున జరుగుతున్నాయని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ ను హెల్పర్స్ 42 రోజులు సుదీర్ఘంగా తమ డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేశారని ఆ సమ్మె కాలంలోనే ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అధికారంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా సమ్మె కాలంలో యూనియన్ డిమాండ్లను అంగీకరించి పరిష్కరిస్తానని చెప్పి ఈరోజు కూడా మా సమస్యలు పరిష్కారం కాలేదని వారు తెలిపారు. గుజరాత్ హైకోర్టు అంగన్వాడి వర్కర్లకి 24,800 హెల్పర్ కి 20300..
ఇవ్వాలని చెప్పినఈరోజు కూడా అమలు చేయలేదని లేబర్ కోడ్స్ లో కనీస వేతనాలు రోజుకి 178 రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారని ఈ నిర్ణయం వల్ల సామాన్య మధ్యతరగతి కుటుంబాలు బతకడమే కష్టంగా ఉంటాయని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గ, ఆర్. అనురాధ, పి. విజయలక్ష్మి, టీవీ. లలిత, పి గౌరీ, జి. మంగతాయారు,జై. దానమ్మ, జి. పద్మావతి,జే. రమణ,బి.మమత,రంగు. సత్యవతి తదితరులు అంగన్వాడి యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజముద్ర తో కూడిన రైతు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ పిబ్రవరి 3**
లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతల గ్రామంలోని సచివాలయము నందు రాజముద్ర తో రైతు ఫోటో వున్నా భూమి పాస్ బుక్కులను కుర్నూతుల అగ్రహారం రైతులకు తాసిల్దార్ క్రాంతి కుమార్, టిడిపి శ్రేణులు అందించడం జరిగినది తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల పాస్బుక్కుల పంపిణీ కార్యక్రమంలో మొదటి విడతలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు రానటువంటి రైతులు సచివాలయం దగ్గరికి వచ్చి తీసుకోవాల్సిందిగా కోరారు అందుబాటులో లేనటువంటి రైతులు కు మా సిబ్బంది మీ ఇంటి వద్దకే వచ్చి మీ పాస్బుక్కులు అందజేస్తారని తెలియజేశాడు ఎవరికైనా భూ సమస్యలు ఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న ప్రస్తుతం





జరుగుతున్న రీ సర్వేలో సరి చేసుకోవాలని సూచించాడు ఇంకా సమస్యలు ఎవరైనా ఉన్నవారు అర్జీలించి సరిచేసుకోవాలని తెలిపారు.
రాజముద్రతో కూడిన రైతు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించిన వారిలో టీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండ్ల రామాంజనేయులు, వైయస్ రమణ, , మాజీ సర్పంచ్ రమణ యోగాంజనేయులు,మోహన్,డి రమణ,పవన్ కుమార్, సగిలి నాగేంద్రబాబు, జె.మోహన్, పవన్ కుమార్, యోగాంజనేయులు, నాగేశ్వర,సుబ్బరాయుడు, గంగయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం- అన్నమయ్య జిల్లా పోలీస్







**- సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులపై అప్రమత్తంగా ఉండాలి.**
**- గ్రామ సందర్శనలో భాగంగా ప్రజలతో మమేకమైన పోలీస్ అధికారులు.**

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 03:**
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మంగళవారం జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు గ్రామ సందర్శన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం మరియు నేర రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను చేపట్టారు.
ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సదస్సులలో అధికారులు ప్రజలతో నేరుగా ముచ్చటించి, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.
సైబర్ నేరాలు & డిజిటల్ అరెస్ట్ అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ‘డిజిటల్ అరెస్ట్‘ పేరుతో భయపెట్టే మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు.
మహిళలు & పిల్లల రక్షణ మహిళలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ముఖ్యంగా పోక్సో చట్టం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.
వ్యసనాలకు దూరం గంజాయి రవాణా, వినియోగం వల్ల కలిగే చట్టపరమైన చర్యల గురించి హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్లు, జూదం వంటి సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని కోరారు.
కొత్త చట్టాలు & రోడ్డు భద్రత కొత్త నేర చట్టాల గురించి ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు.
బ్యాంకింగ్ భద్రత ఏటీఎం కార్డు పిన్ నంబర్లు, ఓటీపీ లు ఎవరికీ చెప్పకూడదని, బ్యాంకు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారులు, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# రాయల సీమ ప్రాజెక్టుల ద్రోహి వైసీపీ పార్టీ సుగవాసి ప్రసాద్ బాబు
# కూటమి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు నీరు అందిస్తున్నాం


**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3**
రాయచోటి: రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను నాశనం చేసినది వైసీపీ పార్టీ నాయకులు, నేడు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తూ దీక్షలు చేయడం హాస్యాస్పదమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ధ్వజమెత్తారు. మంగళవారం గాలివీడు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదని, రైతులకు అందించే డ్రిప్ పరికరాలను కూడా నిలిపివేసి రైతుల వెన్ను విరిచారని విమర్శించారు.
అన్నమయ్య ప్రాజెక్టు విషాదం: అన్నమయ్య ప్రాజెక్టు




కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోతే, ఇప్పటివరకు దానిపై నోరు మెదపని మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి, ప్రాజెక్టుల పేరుతో పోతిరెడ్డిపాడు వద్ద నిరసన తెలిపే నైతిక హక్కు లేదని మండిపడ్డారు.
చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన 19 నెలల్లోనే 8,000 కోట్లు కేటాయించారని.. తుంగభద్ర గేటు సమస్యను కేవలం 5 రోజుల్లో పరిష్కరించి ప్రభుత్వ సమర్థతను చాటామన్నారు.
1983లో ఎన్టీఆర్ గాలేరు-నగరి, కేసీ కెనాల్, వెలుగోడు వంటి ప్రాజెక్టులతో సీమను రత్నాలసీమగా మార్చడానికి పునాది వేశారని, వాటిని చంద్రబాబు పూర్తి చేస్తున్నారని తెలిపారు.
వృథాగా సముద్రంలోకి పోతున్న 2,000 టీఎంసీల గోదావరి జలాలను సీమకు మళ్లించి శాశ్వత నీటి భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రసాద్ బాబు స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తే వైసీపీకి 11 సీట్లు కూడా దక్కవని ఆయన హెచ్చరించారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాట కచేరి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, పిభ్రవరి 3:**
శ్రీహరిహరబాలనాగేంద్రస్వామివారితిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో టీడీపీ వారి ఆధ్వర్యంలో పాట కచేరి ఏర్పాటు చేయటం జరిగింది. పాట కచేరి వారు తమ తమ డాన్స్ లతో ప్రేక్షకులను అలరించారు.



# మద్దిరేవుల పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి కి అరుదైన గౌరవం
# ప్రశంసించిన రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఐ ఏ ఎస్ కృష్ణ తేజ



**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3**
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామ పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది. వివరాల్లోకి వెళితే మద్దిరేవుల పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న రజనీష్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన సంస్కరణలు లో భాగంగా ఐవీఆర్ ఎస్, శానిటేషన్ , ఇంటి పన్నుల చెల్లింపు స్వచ్ఛ రథం పై ఏ. ఐ టెక్నాలజీ ఉపయోగించి తయారు చేసిన విజనరీ డాక్యుమెంట్ పై రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ క్రిష్ణతేజ ఐ ఏ ఎస్ ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి నీ పిలిచి తన కార్యాలయంలో మంగళవారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల రజనీష్ రెడ్డి పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క ను అందించి కృతజ్ఞతలు తెలిపారు. నూతన టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణులకు ప్రభుత్వ ఉద్దేశాన్ని చేరవేయడం తో ఈ అరుదైన గౌరవం ఆయనకు దక్కింది. సదరు ఉద్యోగి మద్దిరేవుల గ్రామంలో సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ సహకారంతో మద్దిరేవుల పంచాయతీ లో టీవీఎస్ వాహనం ను త్రిచక్ర వాహన ట్రాలీని అనుసంధానించి వినూత్నంగా చెత్త సేకరణ వాహనం రూపొందించడం జరిగింది., పల్లె నిద్ర కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించి గ్రామీణులకు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన కల్పించడం చెత్త సేకరణ కేంద్రాన్ని అభివృద్ధి పరచడం వంటివి చేయడం వలన ఈ గౌరవం దక్కిందని కార్యదర్శి రజనీష్ రెడ్డి పేర్కొన్నారు. మద్దిరేవుల పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేస్తున్నానని కమిషనర్ కు తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో రెడ్డయ్య, డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర వరప్రసాద్, ఈవోపీఆర్డీ ఉషారాణి, గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆయనను అభినందించారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులను సన్మానించిన
# వీరభద్ర స్వామి దేవస్థాన చైర్మన్, కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది





**రాయచోటి జనసముద్రం న్యూస్ పిబ్రవరి 3**
రాయచోటి పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయం నూతనంగా ఎన్నికైన చైర్మన్ మనోజ్ కుమార్ కుటుంబ సభ్యులతో పాటు, కార్యవర్గ సభ్యులు ఆలయ సిబ్బంది మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు వారి సతీమణి హరితమ్మను,టిడిపి యువ నాయకులు మౌర్యా రెడ్డి ని ఘనంగాశాలువాతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు.
**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**
నూతనంగా ఎన్నికైన చైర్మన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు..
ఆలయానికి వచ్చేటటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని మంత్రి సూచించాడు అలాగే ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నాడు

# లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే నిర్వహించారు.







**మైలవరం ఫిబ్రవరి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వులు మేరకు స్థానిక జూనియర్ కళాశాలలో ఓపెన్ డే. నిర్వహించ మనీ ఆదేశం ఇచ్చారు.దానిలో భాగంగా ఈరోజు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు స్థానిక వివిఆర్ ప్రభుత్వం జూనియర్ కళాశాల సందర్శించి డిగ్రీ కళాశాలలో గల ప్రోగ్రామ్స్ అధ్యాపకులు అర్హతలు నైపుణ్యము ల్యాబ్స్ లైబ్రరీ ఎన్ఎస్ఎస్ ఎన్సిసి వంటి వాటితోపాటు అందరికీ మినరల్ వాటర్ సౌకర్యం కలదని ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు తెలియజేశారు 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు తమ కళాశాలలో ప్రవేశం పొంది ఉన్నతమైన స్థానాలకు చేరుకోవడానికి అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో పీఎం ఉష పథకంలో భాగంగా నూతన ల్యాబ్స్ బిల్డింగు మంజూరు అయినదని అది కూడా త్వరగాలో ప్రారంభమవుతుందని ప్రిన్సిపల్ శ్రీ పురం శెట్టి రంగారావు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఫణి కుమార్ , డాక్టర్ కరిముల్లా , డాక్టర్ వెంకటాద్రి, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె... డాక్టర్ కు నోటీసులు ఇచ్చిన సి ఐ టియు.

**మైలవరం ఫిబ్రవరి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
మైలవరం మండలం చంద్రాల గ్రామంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త కార్యక్రమా సంఘాల సమ్మెలో భాగంగా మంగళవారం చంద్రాల పి హెచ్ సి డాక్టర్ ప్రియాంకకు సిఐటియు నోటీసులు అందజేసింది నెలకు రూ. 26,000, వేతనం రూ 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ డిమాండ్ చేశారు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అర్హులైన ఆశా వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని. కోరుతూ సమ్మెకు పిలుపునిచ్చారు.



# అన్నవరంలో పది రోజులు ‘కోటి తులసి పత్రి పూజ‘



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, అన్నవరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**
లోక కల్యాణం మరియు సుభిక్షం కోసం అన్నవరం దేవస్థానంలో ఫిబ్రవరి 6 నుండి 15 తేదీ వరకు పది రోజుల పాటు అత్యంత వైభవంగా “కోటి తులసి పత్రి పూజ“ నిర్వహించనున్నట్లు ఈవో వి. త్రినాధరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 తేదీ శుక్రవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం 15 వ తేదీన రుద్ర హోమం, పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తాయని తెలిపారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు వృద్ధి చెందాలని మరియు భక్తులందరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఈ పూజ నిర్వహిస్తున్నామన్నారు. పూజ కోసం భక్తుల నుండి తులసి పత్రిని స్వీకరిస్తామని, రోజుకు సుమారు 40 బస్తాల పత్రిక అవసరమవుతుందన్నారు. భక్తులందరూ ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఆశాలకు లెప్రసీ,పోలియో ల ఇన్సెంటివ్ డబ్బులు ఎందుకివ్వలేదు
## సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

**రామాపురం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3**

ఆశా వర్కర్లకు లెప్రసీ,పోలియోల ఇన్సెంటివ్ డబ్బులను ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



మంగళవారం ఆశాడే సందర్భంగా సీఐటీయూ నాయకులు రాయచోటి డివిజన్ లోని పలు పీహెచ్ సిలుతిరిగిఆశా వర్కర్స్ సమస్యలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ 2025 నవంబర్ లో లెప్రసీ సర్వే చేశారన్నారు.చేసిన సర్వేకి సంబంధించినఇన్సెంటీవ్ఇప్పటివరకుఇవ్వలేదన్నారు. అలాగే డిసెంబర్ 21,22,23 తేదీల్లో పోలియో ప్రోగ్రాం కోసం ప్రభుత్వం ఇచ్చే చిన్నమొత్తమైన రూ.300 డబ్బులు కూడా ఇవ్వకపోవడం దారుణం అన్నారు.20 ఏళ్లగా పని చేస్తున్నకూడా ఆశల జీవితాల్లో ఇటువంటి మార్పు లేదన్నారు.పల్లెలన్నీ తిరిగి ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రకాల పనులను చేస్తున్న ఆశాలకు సెలవులు ఇవ్వాలని, మానసిక ఇక్కట్లు తొలగించాలని,ఆన్లైన్ పని భారం తగ్గించి ఆయు ప్రమాణం పెంచాలన్నారు.ఆశాలకు ఇచ్చిన పని చేయని సిమ్ లు,ఫోన్లు వెనక్కి తీసుకుని కొత్త ట్యాబ్ లు ఇవ్వడంతో పాటు పర్మినెంట్ చేయాలన్నారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,లేబర్ కోడ్ రద్దు చేయాలని,కార్మిక చట్టాలను పటిష్ట పరచాలన్నారు.స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టబద్దమయిన సౌకర్యాలు కల్పించాలన్నారు.ఆశ వర్కర్లు నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.ఆశ వర్కర్లకి 10 లక్షలు ఇన్సూరెన్స్సౌకర్యం కల్పించి,నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాన్నారు.ఏఎన్ఎం,జిఎన్ ఎం లుగా శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టులు భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ నాయకులుముంతాజ్,ఆదిలక్ష్మి,నాగేశ్వరి,వసంత,మల్లీశ్వరి,ఫ్యామిదా,వరలక్ష్మి,సునంద,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి



**మార్కాపురం ఫిబ్రవరి 3 (జనసముద్రం న్యూస్)**

సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలిని స్వర్ణిం భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ సంస్థ సమస్త సభ్యులు నియామక పత్రం అందజేశారు.
ఇప్పటికే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ భారతదేశ ఉపాధ్యక్షుడిగా, యోగదానం సహరాసమితి ఆఫ్ ఇండియా, కరప్షన్ ఫ్రీ ఇండియా, సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ సంస్థలకు ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ మహబూబ్ వలి, తాజా నియామకంతో నాలుగో రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టనున్నారు.
సామాజిక సేవల్లో ఆయన అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: మార్గాని భరత్

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్:**



రాజమండ్రి-కొవ్వూరు రోడ్ కం రైలు వంతెనపై జరిగిన ఘోర ప్రమాదంపై మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం పట్ల మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. వంతెనపై రోడ్డు అధ్వాన్నంగా తయారై గుంతలు పడటం, విద్యుత్ దీపాలు వెలగకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని భరత్ విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో రైల్వే శాఖతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులు ప్రారంభించామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను గాలికి వదిలేసిందని భరత్ ఆరోపించారు.
వంతెన పటిష్టత దృష్ట్యా గతంలో భారీ వాహనాలను నియంత్రించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి, యుద్ధ ప్రాతిపదికన వంతెనపై రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని మార్గాని భరత్ డిమాండ్ చేశారు.

# రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్ పుస్తకాల పంపిణీ



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**

కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెం, గరగళంపాలెం గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిన సందర్భంగా, 654 మంది రైతులకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి కలిసి ఈ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు పూర్తి స్థాయి భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే పూర్తి చేసి, రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్‌లతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ 33వ వార్షికోత్సవం

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**



సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలోని కుమ్మరి రేవు వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నందు 33వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, నాగవల్లి, సింధూరం పూజా కార్యక్రమాలు ఆలయ పురోహితులు ఆరాధ్యుల సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నేడు సింగవరం గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**

మండలంలోని సింగవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను నేడు ఉదయం 10:30 గంటలకు గ్రామ సచివాలయంలో పంపిణీ చేయనున్నట్లు ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత పట్టాదారులు తమ భూమి రికార్డులతో సకాలంలో హాజరై పాసుపుస్తకాలు తీసుకోవాలని సూచించారు.

# ధవళేశ్వరంలో రూ. 6 కోట్లతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే గోరంట్ల



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తోందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం ఆయన ధవళేశ్వరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో నిలిచిపోయిన రైతు బజార్ పనులకు అదనంగా రూ.46 లక్షలు మంజూరు చేసి, మొత్తం రూ.55 లక్షలతో నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు.రూ.86 లక్షలతో సీసీ డ్రెయిన్లు, రూ.2.50 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి ధవళేశ్వరంలో డ్రెయిన్లు, రహదారుల పనులను పూర్తి చేస్తామని, ఇందుకోసం కేంద్రానికి రూ.300400 కోట్ల ప్రతిపాదనలు పంపుతున్నామని వెల్లడించారు. పంచాయతీలో రూ.6 కోట్ల పన్ను బకాయిలు ఉన్నాయని, అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. త్వరలోనే గ్రామంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని, మురుగునీరు గోదావరిలో కలవకుండా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గాలి కాలుష్యంపై పార్లమెంట్‌లో గళమెత్తిన పురందేశ్వరి

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**



రాజమహేంద్రవరంలో పెరుగుతున్న గాలి కాలుష్యం, నిధుల కేటాయింపులో జరుగుతున్న అసమానతలపై ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. విజయవాడకు ₹130.35 కోట్లు కేటాయించగా, అంతకంటే ఎక్కువ కాలుష్య స్థాయిలు నమోదవుతున్న రాజమండ్రికి కేవలం ₹9.55 కోట్లు మాత్రమే ఇవ్వడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. కాలుష్య తీవ్రతను బట్టి కాకుండా, పరిపాలనా వర్గీకరణ ఆధారంగా నిధులు ఇవ్వడం సరికాదని పురందేశ్వరి స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాలకు సుమారు 8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వాహనాల రద్దీతో గాలి నాణ్యత మరింత క్షీణించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పుష్కరాల దృష్ట్యా రాజమండ్రికి 150 కోట్ల ప్రత్యేక “స్వచ్ఛ గాలి ప్యాకేజీ“ మంజూరు చేయాలని, శాస్త్రీయ పద్ధతిలో కాలుష్య కారకాలను గుర్తించే “సోర్స్ అపోర్షన్‌మెంట్ స్టడీస్“ నిర్వహించాలని, నగర ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కేంద్ర పర్యావరణ శాఖ తక్షణమే స్పందించాలని ఎంపీ పురందేశ్వరి కోరారు.

# ఊరుబడిని కాపాడుకుందాం

**జనసముద్రం న్యూస్**
**గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి.03.**






ఊరు బడిని కాపాడుకుందామనే నినాదంతో యూటీఎఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ వారు యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పోస్టర్లను ఆవిష్కరించారు.
గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, ఎంఈఓ1 జి.జగన్మోహన్‌రావు, ఎంఈఓ 2 జి.గోపాలరావు, తహసీల్దార్ బి.లోకరాజు చేతుల మీదుగా ఊరుబడిని కాపాడుకుందాం పోస్టర్లను ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇమ్రాన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం చేపట్టిన యూటీఎఫ్ వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి, మండల అధ్యక్షుడు డీవీఎం రామకష్ణ, ప్రధాన కార్యదర్శి కె.వెంకట్రావు, ఎంవీ వెంకటేశ్వరరావు మాజీ జిల్లా కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, జి.రాజేంద్రప్రసాద్, శ్రీనాథ్, రత్నం, శివశ్రీ, సభ్యులు కె.నాగరాజు, ఎం.శివకుమార్, ఆర్.మురళీకష్ణ, ఈశ్వర్ చందు తదితరులు పాల్గొన్నారు.

# పులి సంచారం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మంత్రి కందుల దుర్గేష్

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**



తూర్పుగోదావరి జిల్లా రాజానగరం, సీతానగరం, తొర్రేడు పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుండటంపై ప్రజలు ఆందోళన చెందవద్దని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ భరోసా ఇచ్చారు. మంగళవారం క్యాబినెట్ సమావేశం అనంతరం ఆయన అటవీ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి తాజా పరిస్థితిని సమీక్షించారు. పులిని బంధించేందుకు అటవీ శాఖ ఇప్పటికే బోనులు, ట్రాప్ కెమెరాలు, డ్రోన్లను రంగంలోకి దించిందని, ప్రజలను అప్రమత్తం చేసేందుకు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.
పులి పట్టుబడే వరకు ప్రజలు, రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకూడదని, రాత్రి వేళల్లో పశువుల పాకల వద్ద వెలుతురు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణే ప్రభుత్వ ప్రాధాన్యతని, త్వరలోనే పులిని పట్టుకుంటామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# రౌతులపూడి పాఠశాలలో సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌ల ప్రారంభించిన ఎమ్మెల్యే సత్య ప్రభ



**తూర్పుగోదావరి జిల్లా, ప్రత్తిపాడు, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**

రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 46.60 లక్షల వ్యయంతో నిర్మించిన కంప్యూటర్ మరియు సైన్స్ ల్యాబ్‌లను ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ మంగళవారం ప్రారంభించారు.
వీటితో పాటు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వాలీబాల్, కోకో క్రీడా కోర్టులను కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌లు విద్యార్థుల మేధస్సును పెంపొందించి, వారిని ఆధునిక విద్య వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు.
క్రీడా మైదానాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నదే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రంప ఎర్రంపాలెంలో ముమ్మరంగా ప్రకృతి వ్యవసాయ భూమి నమోదు
## సకాలంలో సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన







**గోకవరం.జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3,**

రంప ఎర్రంపాలెం యూనిట్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మంగళవారం విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి, వారి భూములను ప్రకృతి వ్యవసాయ సాగు కింద నమోదు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా సిబ్బంది రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా పంటలకు సకాలంలో అందవలసిన పోషకాల గురించి వివరించారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా, స్థానికంగా దొరికే వనరులతో తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులను సరైన పద్ధతిలో, సరైన సమయంలో ఎలా అందించాలో రైతులకు అవగాహన కల్పించారు.
భూమి సారాన్ని కాపాడుకుంటూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు ప్రకృతి వ్యవసాయమే మార్గమని వారు తెలిపారు. యాప్ ద్వారా రైతుల భూమి వివరాలు, పంటల వివరాలను నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇల్లపు సోమేశ్వరి, జాజుల సూరి కుమారి, ఆకుల దొరబాబు, కర్ణం మాధవి, కొండేపూడి సుష్మ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో ‘ఈగల్ టీమ్స్’ రంగప్రవేశం, గంజాయి నిర్మూలనే లక్ష్యం : జిల్లా ఎస్పీ నరసింహం కిషోర్



**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**

జిల్లాలో మాదకద్రవ్యాల కట్టడికి రాష్ట్రంలోనే మొదటిసారిగా 5 ప్రత్యేక ‘ఈగల్ టీమ్స్’ను జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ప్రారంభించారు. ప్రతి సబ్ డివిజన్‌కు ఒక టీమ్ చొప్పున ఏర్పాటు చేసి, వారికి ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ బృందాలు సాధారణ వ్యక్తుల్లా తిరుగుతూ గంజాయి రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై నిఘా ఉంచుతాయి.
పాడుబడిన ఇళ్లు, దట్టమైన పొదలు వంటి హాట్ స్పాట్‌లను పర్యవేక్షించడానికి ఈ టీమ్స్‌కు డ్రోన్ల వినియోగంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై షార్ట్ ఫిల్మ్స్ ద్వారా అవగాహన కల్పిస్తారు. ఒక్కసారి కేసు నమోదైతే పాస్‌పోర్ట్, వీసా మరియు ఉద్యోగాలకు ఇబ్బంది అవుతుందని ఎస్పీ హెచ్చరించారు. వ్యసనపరులకు కౌన్సిలింగ్ మరియు డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. గంజాయి సమాచారం కోసం డైల్ 112 లేదా 1972 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# ఆలయాల నిర్మాణానికి రూ.75 లక్షల టీటీడీ నిధులు మంజూరు : ఎమ్మెల్యే బండారు

**తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, ఫిబ్రవరి 3, జనసముద్రం న్యూస్ :**



ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవతో నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నుండి రూ.75 లక్షల నిధులు మంజూరయ్యాయి. మొత్తం మూడు మండలాల్లోని 7 గ్రామాల్లో శ్రీ రామాలయాల నిర్మాణానికి ఈ నిధులను కేటాయించారు. వద్దిపర్రు (రూ.10 లక్షలు), మెర్లపాలెం (రూ.10 లక్షలు), గోపాలపురం (రూ.10 లక్షలు), దేవరపల్లి-గెడ్డంవారిపాలెం (రూ.10 లక్షలు), లక్ష్మీపోలవరం బీసీ కాలనీ (రూ.15 లక్షలు), గంటి (రూ.10 లక్షలు), మద్దెల మెరక ఎస్సీ కాలనీ (రూ.10 లక్షలు) నిధులు అందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆధ్యాత్మికతను పెంపొందించేలా ఆలయాల నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram